సూర్య
www.suryaa.com
ఉమ్మడి వరంగల్
హన్మకొండ, వరంగల్, జనగామ, మహబూబాబాద్, జయశంకర్ భూపాలపల్లి, ములుగు
సోమవారం । 30 । సెప్టెంబర్ । 2024 । పేజీలు : 10



## ప్రధాన రహదారిపై 100 టైర్ల హెవీ వేయికిల్

ఆసక్తిగా చూసిన ప్రజలు

2 లో




దసరా లోపు గౌడ కులస్తులకు

## ఎక్స్ గ్రేషియా బకాయిలు చెల్లిస్తాం



కుల గణన జరిగిన తర్వాతనే స్థానిక ఎన్నికలు

ఉన్నతమైన విద్యతో కుటుంబ దిశా దశ మారుతుంది

ప్రభుత్వం ఏర్పడగానే 19,000 మంది టీచర్లకు ప్రమోషన్లు ఇచ్చాం

రాష్ట్ర బీసీ, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్

2 లో

వాట్సప్ స్టేటస్ పేరుతో బురిడీ

పార్ట్ టైం జాబ్ అంటూ మోసం

రోజూ స్టేటస్ పెడితే 10వేలు ఇస్తామని ఎర

బయటికి రాలేకపోతున్న బాధితులు




# వాట్ 'సాప్' చేస్తున్నారు

గీసుగొండ సెప్టెంబర్ 29 మేజర్ న్యూస్ (సూర్య): మేము పంపిన ఫొటోస్ స్టేటస్ పెట్టండి మీకు నెలకు 10వేలు ఇస్తామంటు ఆన్ లైన్ మోసగాళ్ళు ఆశ చూపుతున్నారు. ముందుగా 300 చెల్లించాలని నిబంధన పెట్టారు. అంతా వాట్సాప్ లోనే చాటింగ్,టాకింగ్ చేస్తుంటారు.నమ్మకం కలిగేలా కొందరికి నగదు బదిలీ చేసినట్టు స్క్రీన్ షాట్స్ తీసి స్టేటస్ పెడుతారు. విద్యార్థులు, మహిళలు, మధ్యతరగతి ప్రజలే టార్గెట్ గా దందా కొనసాగిస్తున్నారు.చాలామంది 300 రూపాయలే కదా మిగతా 2లో..


పాండవుల గుట్ట అద్భుతమైన

## పర్యాటక ప్రాంతం

సందర్శనకు వచ్చే పర్యాటకుల కోసం అన్ని ఏర్పాట్లు

అన్ని హంగులతో పాండవుల గుట్టను పర్యాటక ప్రాంతంగా అభివృద్ధి చేస్తాం: జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ

7 లో





2 లో

## అభివృద్ధిని చూసి బీఆర్ఎస్ వాళ్లకు లాగులు తడుస్తున్నాయి

చదువు కొన్న సంస్కార హీనుడు కేటీఆర్

అభివృద్ధి చేయలేని దద్దమ్మలు హరీష్ రావు, కేటీఆర్

బీఆర్ఎస్ పదేళ్ల పాపానికి ప్రాయశ్చిత్తంగా మేము హైడ్రా తో పవిత్రం చేస్తున్నాం

చెప్పినట్లు నయిమ్ నగర్ బ్రిడ్జి దగ్గరకు ఆధారాలతో మీడియా ముందుకు వచ్చా

వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి

## ట్రాఫిక్ పోలీస్ చేతుల్లో బాడీ వార్న్ కెమెరాలు

దాడికి ప్రతీ దాడి వ్యూహంలో నగర పోలీసులు

డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీల సమయంలో మందుబాబుల కట్టడికి



5 లో

# వాట్ సాప్ చేస్తున్నారు

మొదటి పేజీ తరువాయి..

అని ఆశతో డబ్బులు ఆన్ లైన్ చెల్లించి జాయిన్ అవుతున్నారు.చేరిన వారికి ఒక ఐ.డి నెంబర్ ఇస్తారు.రోజూ స్టేటస్ పెట్టి ఎంతమంది చూస్తున్నారో స్క్రీన్ షాట్ తీసి వారికి పంపాలని చెబుతారు.మనకు నమ్మకం కలిగేలా చాట్ చేస్తారు,మాట్లాడుతారు.మరికొంత మందిని జాయిన్ చేస్తే కమిషన్ ఇస్తామని ఆశ చూపిస్తారు. మోసగాళ్ళు మూడు రకాల మొబైల్ నెంబర్ ను వాడుతారు.ఒక నెంబర్ నుండి కాల్ చేయడానికి,ఇంకొకటి చాట్ చేయడానికి,ఇంకొకటి స్క్రీన్ షాట్ తీసిన ఫొటోస్ పంపడానికి వినియోగిస్తారు.వాట్సఅప్ లో పంపిన స్కానర్ ద్వారా డబ్బులు పంపాలని చెబుతారు.నెల రోజుల తరువాత డబ్బులు రాలేదని ప్రశించడంతో ఫోన్ స్విచ్ ఆఫ్ చేస్తున్నారని బాధితులు తెలిపారు.పోలీసులు చాలా సార్లు ప్రజలకు అవగాహన కల్పించిన కొంత మంది డబ్బు ఆశతో ఆన్ లైన్ లో డబ్బులు పెట్టి మోసపోతున్నారు.

# ప్రధాన రహదారిపై

# 100 టైర్ల హెవీ వేయికిల్

### ఆసక్తిగా చూసిన ప్రజలు

మంగపేట, సెప్టెంబర్ 29, సూర్య(మేజర్ న్యూస్):ములుగు జిల్లా మంగపేట మండలంలోని ఏటూరునాగారం బూర్గంపాడు ప్రధాన రహదారి గుండా 100 టైర్ల భారీ వాహనం వెళ్ళంది. ఆదివారం వరంగల్ వైపు నుంచి భద్రాద్రి కొత్తగూడెం వైపు వెళ్లగా మండల ప్రజలు ఆ వాహనం చూడటానికి ఆసక్తి చూపారు.

## 30 లీటర్ల గుడుంబా స్వాధీనం

### బైక్ స్వాధీనం, ఒకరి అరెస్ట్

### పరకాల ఎక్సైజ్ సిఐ పి.తాతాజీ



పరకాల, సెప్టెంబర్ 29, మేజర్ న్యూస్ : 30 లీటర్ల గుడుంబా ను రవాణ కు ఉపయోగిస్తున్న బైక్ ను స్వాధీనం చేసుకొని ఒకరిని అరెస్ట్ చేసినట్లు పరకాల ఎక్సైజ్ సిఐ పి. తాతాజీ తెలిపారు. ఎక్సైజ్ సిఐ తాతాజి తెలిపిన వివరాల ప్రకారం ఆదివారం పత్తిపాక గ్రామంలో రూట్ వాచ్ నిర్వహిస్తుం డగా గుడుంబా రవాణా చేస్తున్న బాబు శివ తిరుపతి ని అరెస్ట్ అతని నుండి 30 లీటర్ల నాటుసారాయిని స్వాధీనం చేసుకొని బైక్ ను స్వాధీనం చేసుకున్నట్లు ఎక్సైజ్ సిఐ పి. తాతాజీ తెలిపారు. రూట్ వాచ్ లో ఎక్సైజ్ ఎస్సై జ్యోతి, కానిస్టేబుల్స్ అఖిల్, దిలీప్ పాల్గొన్నారు.

# అభివృద్ధిని చూసి బీఆర్ఎస్ వాళ్లకు లాగులు తడుస్తున్నాయి



హనుమకొండ సూర్య ప్రతినిధి, సెప్టెంబర్ 29, మేజర్ న్యూస్: అభివృద్ధి అనగానే బీఆర్ఎస్ పార్టీ వాళ్ల కు లాగులు తడుస్తున్నాయని వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి అన్నారు. ఆదివారం కేటీఆర్ వ్యాఖ్యలపై తాను విసిరిన సవాల్ కు నయిమ్ నగర్ బ్రిడ్జి మీద ఆధారలతో మీడియా ముందుకు వచ్చినట్లు ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ చదువుకొన్న సంస్కార హీనుడు కేటీఆర్ అన్నారు. వాడు వీడు అనే పదజాలం వాడుతున్న కేటీఆర్ ఇదేనా నీ సంస్కరమని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ హయంలో నాయిమ్ నగర్ బ్రిడ్జి నిర్మాణం జరిగితే మీరు కట్టారు అనడం నీ రాజకీయ వివేకానికి వదిలేస్తున్నట్లు చెప్పారు. మూడు రోజుల క్రితం విసిన సవాల్ ప్రకారం నేను ఆది వారం 10 గంటలకు వచ్చినట్లు తెలిపారు. నాయిమ్ నగర్ పరిసర ప్రాంతాల ప్రజలను, వ్యాపార , వాణిజ్య శ్రేణులను అడగాలని డిమాండ్ చేశారు. దొంగ యుట్యూబ్ ఛానల్ తో పబ్బాం గడిపే బీఆర్ఎస్ నేతలు మమ్మల్ని విమర్శించే నైతిక హక్కు లేదన్నారు. ప్రజల్లో కాంగ్రెస్ పార్టీకి పెరుగుతున్న ఆదరణ పక్క ద్రోవ పట్టించేందుకు దొంగ యుట్యూబ్ ఛానెల్ లతో పబ్బాం గడుపుతున్న కేటీఆర్ అండ్ బిఆర్ఎస్ టీమని పేర్కొన్నారు. రోజు కు ఒక్కసారి దొంగ మాదిరి మీడియా లో మాట్లాడటం మళ్లీ ఫామ్ హౌసులకు పోవడం , పొద్దున లేస్తే అభివృద్ధి జీర్ణించుకోలేక ప్రభుత్వం మీద బుదర జల్లే ప్రయత్నాలు చేస్తున్నారని తెలిపారు. అభివృద్ధి చేయలేని దద్దమ్మలు హరీష్ రావు, కేటీఆర్లు అన్నారు. మీ మొహాలకు ఏ నాడైనా స్వతంత్రంగా పోయి ముఖ్యమంత్రి ని నిధులు అడిగిన దాఖలాలు ఉన్నాయ అన్నారు. నేను పూలభిషేకం కోరుకోలే ప్రజలు తమ అభిమానం ఆ రూపంలో చూపించడం పట్ల మీకు కడుపు మంట అని పేర్కొన్నారు. రేవంత్ రెడ్డి నాయకత్వంలో మంత్రులు, ఎమ్మెల్యేలు అభివృద్ధి దిశగా వెళ్తుంటే మీకు ఒంట పట్టడం లేదన్నారు. మీ ఫామ్ హౌస్లు పోతున్నాయనే భయంతో హైడ్రా పై విమర్శలు చేస్తున్నారని మీ పదేళ్ల పాపానికి ప్రాయశ్చితంగా మేము హైడ్రా తో పవిత్రం చేస్తున్నామని తెలిపారు. మద్రాస్ బాబు నువ్వు నీ మాటలు ఇంకా ప్రజలు వినే స్థితిలో లేరని చెప్పారు. సింగిల్ చెక్ ద్వారా 45 కోట్ల పై గా నిధులు కేటాయించి కాళోజి కళాక్షేత్రం నిర్మిం చిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నేతలు పాల్గొన్నారు.



# బాగిర్తి పేటలో పిచ్చి కుక్కల బీభత్సం

### 52 మంది పై దాడి

### భయభ్రాంతులకు గురైన గ్రామస్తులు

### పరకాల ఆస్పత్రికి తరలింపు











భూపాలపల్లి రూరల్ (రేగొండ) సెప్టెంబర్ 29 మేజర్ న్యూస్ సూర్య: రేగొండ మండలం బాగిర్తి పేట గ్రామంలో పిచ్చి కుక్కలు బీభత్సం సృష్టించాయి. చిన్న పెద్ద తేడా లేకుండా దాడి చేశాయి. ఆదివారం గ్రామంలో రెండు పిచ్చి కుక్కలు దారి వెంట వెళ్లే వారితో పాటు ఇంటి ముందర నిల్చున్న వారిపై కూడా దాడి చేసి విచక్షణ రహితంగా కరిచాయి. విషయం తెలుసుకున్న కొందరు అప్రమత్తమైనప్పటికీ సుమారు 52 మందిని కుక్కలు తీవ్రంగా గాయపరిచాయి. దీంతో గ్రామస్తులు తీవ్ర భయాందోళనకు గురయ్యారు. ఇంట్లోకి వెళ్లి తలుపులు వేసుకొని బయటకు రాకుండా ఉండి పోవాల్సిన పరిస్థితి ఏర్పడింది. గాయపడ్డ వారు స్థానికంగా ప్రాథమిక చికిత్స తీసుకొని అనంతరం పరకాల సివిల్ ఆస్పత్రికి వెళ్లారు.

## మన ప్రకృతిని మనమే కాపాడుకోవాలి

### ఆదర్శ రైతు రూపు రెడ్డి గోపాల్ రెడ్డి



నెల్లికుదురు సెప్టెంబర్ 29మేజర్ న్యూస్ (సూర్య): మన ప్రకృతిని మనమే కాపాడుకోవా లనిఆదర్శ రైతు గోపాల్ రెడ్డి అన్నారు. ఆదివారం సూర్య ప్రతినిధితో ఆలేరు గ్రామ ఆదర్శ రైతు రూపు రెడ్డిగోపాల్ రెడ్డిమాట్లాడు తూప్రకృతిని పాడు చేస్తూ పరిహాసం చేస్తేసకల జీవజాతులకు అపార నష్టం వాటిల్లుతుందని అన్నారు. పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోకుండా భూమి కాలుష్యం,ఫ్యాక్టరీలు వాహనాలనుండి వెలువడే పొగతో వాయు కాలుష్యం,చెత్తాచెదారం పేరుకుపోయినీరు కాలుష్యంఅవసరానికి మించి శబ్దాలు చేస్తూశబ్ద కాలుష్యం,ఒకదానితో ఒకటి ముడిపడి ప్రతి ఒక్కటి కాలుష్యంగా మారుతోందని,ఇప్పటికైనాఅప్రమత్తమై వస్తువులకు వ్యర్థాలకుచోటు ఇవ్వకుండా ప్రకృతిని ప్రేమిస్తూ ఆరాధించాలనిప్లాస్టిక్ వాడకాన్ని నిర్మూలించాలనిఅన్నారు.ఇప్పుడున్న వ్యవసాయ పద్ధతులలో కూడా చాలా వరకురసాయనిక క్రిమిసంహారిక మందులు వాడిపంటలు పండిస్తున్నారని,అవి తినడం వల్ల కూడా ఆరోగ్యం త్వరగా క్షీణిస్తుందని అన్నారు.వ్యవసాయ పద్ధతులలో కూడా సేంద్రియ ఎరువులు వాడిమన ఆరోగ్యాన్ని పెంచుకుంటూసేంద్రియ వ్యవసాయాన్ని ప్రోత్సహిద్దామని అన్నారు.

## నేడు,రేపు రైల్వే గేటు మూసివేత

### స్టేషన్ మాస్టర్ శోభన్ ప్రసాద్



డోర్నకల్ సెప్టెంబర్ 29: మేజర్ న్యూస్ (సూర్య): డోర్నకల్ గార్ల మధ్య రైల్వే గేటును ఆదివారం నుంచి 2 రోజులపాటు మూసివేస్తున్నట్టు స్టేషన్ మాస్టర్ శోభన్ ప్రసాద్ పేర్కొన్నారు.ట్రాక్ మరమ్మతు పనులు కారణంగా రెండు రోజులు నేడు,రేపు గేటును పూర్తిగా మూసివేస్తామని, ఇటుగా ప్రయాణించే వారు ప్రత్యామ్నాయ బుద్దారం మీదుగా మార్గాల్లో రాకపోకలు సాగించాలని సూచించారు. ఈ మేరకు గేటు వద్ద హెచ్చరిక బోర్డును ఏర్పాటు చేశారు. డోర్నకల్ పట్టణ ప్రజలు, ప్రయాణికులు ఈ విషయాన్ని గమనించవలసినదిగా రైల్వే అధికారులు పేర్కొన్నారు.

## జీసస్ ట్రూత్ మినిస్ట్రీ స్ వారి ఆధ్వర్యంలో

## మల్లెల విజయ్ కుటుంబానికి ఆర్థిక సహాయం



కొత్తగూడ, సెప్టెంబర్, 29 (మేజర్ న్యూస్ (సూర్య): కొత్త గూడ మండల కేంద్రంలోని గాంధీ నగర్ లో గత 20రోజులక్రితం అనారోగ్యపరిస్థితి లో మరణించిన మల్లెల విజయ్ కుటుంబానికి జీసస్ ట్రూత్ మినిస్ట్రీస్ క్రిస్టియన్ సంస్థ పాస్టర్ డేవిడ్ పాల్ (సత్యం) ఆధ్వర్యంలో 25 కేజీల బియ్యం బ్యాగ్ కొన్ని నిత్యావసర సరుకులు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాస్టర్ అమ్మ మంజుల డేవిడ్, తేజస్, సంఘ సభ్యులు తీగల ప్రేమ్ సాగర్, తీగల సృజన, సాలోమోన్, హేమేశ్వర్ , లక్ష్మణ్ ,తదితరులు పాల్గొన్నారు.

# కాకతీయుల శిల్ప సంపదను

# భావితరాలకు అందించాలి

### అద్భుత నిర్మాణం కోటగుళ్ల సముదాయం

### పరకాల జూనియర్ సివిల్ కోర్టు జడ్జ్ శాలిని లింగం

### పరకాల కోర్టు ఉద్యోగులు సిబ్బందితో కలిసి జడ్జ్ ప్రత్యేక పూజలు

గణపురం సెప్టెంబర్ 29 మేజర్ న్యూస్ సూర్య: కాకతీయులు నిర్మించిన కట్టడాలను భావితరాలకు అందించాలని కోటగుళ్ల నిర్మాణం అద్భుతమని పరకాల జూనియర్ సివిల్ కోర్టు జడ్జ్ శాలిని లింగం అన్నారు. ఆదివారం పరకాల సివిల్ కోర్టు ఉద్యోగులు సిబ్బందితో కలిసి ఆమె స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. మొదట ఆలయ అర్చకులు జూలపల్లి నాగరాజు వారిని సాదరంగా ఆహ్వానించి పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మొదటిసారి కోటగుళ్లను సందర్శించడం జరిగిందని ఇక్కడ ఆలయ నిర్మాణం ఎంతో విశాలంగా ఉందన్నారు. కోటగుళ్ల ఆలయం రామప్పని పోలిన విధంగా ఉందని యాలయాన్ని మరింత అభివృద్ధి చేస్తే భావితరాలకు కాకతీయుల కట్టడాలను అందించే అవకాశం ఉంటుందన్నారు. పూజా కార్యక్రమాల అనంతరం కోటగుళ్ళ పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో శాలువాలు



పూలమాలతో జడ్జ్ శాలిని ని ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆమె కోట గుళ్ళ గోశాల గోమాతలకు పండ్లను అందజేశారు.





# ప్రతి ఉద్యోగికి విరమణ సహజమే




### ఎందరినో చైతన్య వంతులుగా తీర్చిదిద్దే అవకాశం

### కేవలం ఉపాధ్యాయ వృత్తికే ఉంటుంది

### నేను చదువుకున్న కళాశాలకు ఎమ్మెల్యేగా

### రావడం చాలా గర్వంగా ఉంది

### వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి

హనుమకొండ సూర్య ప్రతినిధి, సెప్టెంబర్ 29, మేజర్ న్యూస్: ప్రతి ఉద్యోగికి విరమణ సహజమేనని నేను చదువుకున్న కళాశాలకు ఎమ్మెల్యేగా రావడం చాలా గర్వంగా ఉందని వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి అన్నారు. ఆదివారం హనుమకొండ ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ శ్రీధర్, ధర్మేంద్ర ల పదవీ విరమణ కార్యక్రమంలో ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి పాల్గొని దర్మేంద్ర ను ప్రత్యేకంగా సన్మానించి, శుభాకాంక్షలు



తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ తాను ఇంటర్ విద్య అభ్యసించిన కళాశాలకు ఎమ్మెల్యే గా రావడం చాలా గర్వంగా ఉందని తెలిపారు. ప్రతి విద్యార్థికి పాఠశాల విద్య తరువాత ఇంటర్ ఒక కీలక మలుపు అని ఈ దశలో విద్యార్థులు తమ లక్ష్యాన్ని నిర్దేశించుకుని వెళ్లాలని పేర్కొన్నారు. దర్మేంద్ర గురుతర భాద్యతను విజయవంతంగా పూర్తి చేసుకుని విరమణ పట్ల సంతోషం వ్యక్తం చేస్తూ, భవిష్యత్ లో శేష జీవితం సమావృద్ధిగా గడపాలని కోరారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



# రైతులందరికీ అండగా ఉంటా

### అధైర్య పడకండి న్యాయం జరిగేలా కృషి చేస్తా

### ఎమ్మెల్యే మురళి నాయక్



మహబూబాబాద్ రూరల్, సెప్టెంబర్ 29, మేజర్ న్యూస్(సూర్య): మహబూబాబాద్ పట్టణ కేంద్రంలోని బాబు నాయక్ తండా ఆవరణలో ఉన్నటువంటి రైతుల భూములను అన్యాయంగా ప్రభుత్వం జాప్తు చేస్తుందని తండా వాసుల ఆవేదన చెందుతున్నారు అని వారికీ నాయ్యం జరిగేలాగా చూడాలని ఎమ్మెల్యే స్పందిస్తూ రైతులతో కలిసి ఆ యొక్క భూమిని పర్యవేక్షించారు అనంతరం జిల్లా కలెక్టర్ అద్వైత్ సింగ్ తో ఫోన్లో మాట్లాడుతూ రైతులకు ఎలాంటి అన్యాయం జరగకుండా తక్షణమే చర్యలు చేపట్టాలని రైతులకు వెంటనే న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలన్నారు అనంతరం జిల్లా ఎస్పీ రామ్నాథ్ కేకన్ ని కలిసి ఆ యొక్క రైతుల భూమి గురించి వివరించారు వారికి న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని రైతుల పట్ల పోలీసు వారు ఎవరు గాని రైతులతో గొడవలకు దిగివద్దని సూచించారు అలాగే తక్షణమే బాబు నాయక్ తండ రైతుల భూమి విషయంలో వారికీ న్యాయం జరిగేలా చొరవ చూపాలన్నారు. రైతులకు ఎమ్మెల్యే మాట్లాడుతూ రైతులు ఎవ్వరు ఎలాంటి క్షణికావేశాలకు పోకుండా న్యాయపరంగా కొట్లాడాలని అదేవిధంగా సంబంధిత కలెక్టర్ కి ఎస్పీకి వారి యొక్క సమస్యను వివరించానని మీ అందరికీ న్యాయం జరిగేలా చేకూరుస్తానని భరోసా ఇచ్చారు.

## కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో అనిల్ కుమార్ పుట్టిన రోజు వేడుకలు

### కార్యక్రమంలో పాల్గొన్న ఝాన్సీ రాజేందర్ రెడ్డి




తొర్రూరు సెప్టెంబర్ 29 మేజర్ న్యూస్ (సూర్య): తొర్రూరు పట్టణ కాంగ్రెస్ నాయకులు వాసవి క్లబ్ అధ్యక్షుడు బిజ్జాల అనిల్ కుమార్ పుట్టిన రోజు వేడుకలు కాంగ్రెస్ పార్టీ కార్యాలయం లో ఝాన్సీ రాజేందర్ రెడ్డి నిర్వహించారు .అనిల్ కుమార్ కు పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలిపి శాలువా తో సన్మానించి నారు అనంతరం కాంగ్రెస్ నాయకులు కెక్ తినిపించి పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలిపినారు .కార్యక్రమంలో హ్యానుమాండ్ల తిరపతి రెడ్డి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సున్నపు సంతోష్ తొర్రూరు పట్టణ పార్టీ అధ్యక్షులు సోమా రాజశేఖర్ కందాల ఆచ్చిరెడ్డి కాంగ్రెస్ పార్టీ మహిళా కార్యకర్తలు పాల్గొన్నారు.

# అణగారిన వర్గాల చైతన్యం సత్యశోధక్ సమాజ్

### అంటరానితనం అసమానతలు

### రూపుమాపాలని పోరాటం చేసిన చైతన్య శీలి పూలే

### స్త్రీ పురుష సమానత్వం కోసం పాటుపడిన

### ఏకైక వ్యక్తి జ్యోతి రావు పూలే

### పూలే కలలుగన్న సమాజాన్ని నిర్మించాలి

### సిపిఐ (ఎంఎల్) న్యూ డెమోక్రసీ నాయకులు




బయ్యారం సెప్టెంబర్ 29 మేజర్ న్యూస్ (సూర్య): అణగారిన వర్గాల వారికి చైతన్యం అందించడమే లక్ష్యంగా 'సత్యశోధక్ సమాజ్' ను మహాత్మా జ్యోతిబా పూలే మహారాష్ట్రలోని పూణేలో, 1873 సెప్టెంబరు 24న స్థాపించాడని సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ పార్టీ సీనియర్ నాయకులు, సొసైటీ మాజీ చైర్మన్ రామగిరి బిక్షం, పి ఓ డబ్ల్యు జిల్లా కార్యదర్శి ఊకే పద్మ లు అన్నారు. స్థానిక బయ్యారం మండల కేంద్రంలోని జ్యోతిబాపూలే, సావిత్రిబాయి పూలే విగ్రహాలకు పూలమాల వేసి వారికి నివాళులర్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, సత్యశోధకు స్థాపించి 151 సంవత్సరాలు అవుతుందని, సామాజిక అసమానతలు, సాంఘిక సంస్కరణ , అణగారిన వర్గాల వారికి,



శూద్రులకు, దళితులకు, ముఖ్యంగా మహిళలకు విద్య, సాంఘిక హక్కులు, రాజకీయ చైతన్యం కలిగించడమే ఈ సమాజము యొక్క ముఖ్య ఉద్దేశంతో ఈ సంస్థను స్థాపించారని వారు అన్నారు. సాంఘిక, సామాజిక అసమానతలు పోగొట్టాలంటే అందరికీ విద్య, ముఖ్యంగా మహిళలకి చదువును అందించినప్పుడే అసమానతలు తొలగిపోతాయని వారు తెలిపారు. కుల వివక్షత, బాల్యవివాహాలు అరికట్టుట, వితంతు వివాహాలు, అదేవిధంగా అంటరానిత పోవాలంటే కులాంతర వివాహాలు జరగాలని వారు తెలిపారు. జ్యోతీబా సతీమణి సావిత్రి బాయికి చదువు చెప్పించి మహిళా సమాజం ను చైతన్యవంతం చేయుటకు రాత్రిపూట బడులు చెప్పించారని వారు అన్నారు. మొట్టమొదటి మహిళా టీచర్ గా సావిత్రిబాయి పూలే ఈ సమాజానికి ఎనలేని సేవలు చేశారని వారు కొనియాడు. నేడు దేశంలో పాలకులు మతాన్ని కులాన్ని పావుగా ఉపయోగించుకుంటున్నారు తప్ప, అట్టడుగు వర్గాల వారిని అభివృద్ధి పరచడంలో అలసత్వం ప్రదర్శిస్తున్నారని వారు తెలిపారు. ఇప్పటికీ దేశంలో అంటరానితనం, కులవివక్షత కొనసాగుతుందని అనగా అట్టడుగు వర్గాలపై కులం పేరుతో దాడులు జరుగుతున్నాయని, వీటిని అరికట్టుటకు పాలక ప్రభుత్వాలు నిర్దిష్టమైన ప్రచార కార్యక్రమాలు నిర్వహించి డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పిడిఎసు రాష్ట్ర మాజీ ప్రధాన కార్యదర్శి నేతకాని రాకేష్, పార్టీ సీనియర్ నాయకులు కొదుమూరి నాగేశ్వరరావు,బీరెడ్డి సంగన్న, వీరబోయిన ఐలయ్య, కోనూరి యుగంధర్,పొన్నం రమేష్, ఊకే శేషు, నిడికొండ మహేష్, వెంకటేష్, అంబటి రామ్మూర్తి తదితరులు పాల్గొన్నారు

# ఇనుగుర్తి మండల నూతన అడహక్ కమిటీని ఎన్నుకున్న తెలంగాణ ఉద్యమకారులు

ఇనుగుర్తి, సెప్టెంబర్ 29, మేజర్ న్యూస్ (సూర్య): ఇనుగుర్తి మండలానికి చెందిన తెలంగాణ ఉద్యమకారులు ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధన కోసం నిరంతరం ఉద్యమం చేసిన ఉద్యమకారులందరూ ఇనుగుర్తి మండల కేంద్రంలోని వద్దిరాజు నారాయణ మెమోరియల్ పార్క్‌లో ఆదివారం సమావేశమ య్యారు. ఈ సమావేశంలో ఇనుగుర్తి మండల ఉద్యమకారుల ఫోరం అడహాక్ కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.అధ్యక్షులుగా గండు నాగన్న,ప్రధాన కార్యదర్శిగా కందాల రంగన్న,కోశాధికారిగా కూటికంటి మధు,ఉపాధ్యక్షులుగా మామిడి శోభన్,లింగాల నర్సయ్య,గుండ్రపెల్లి శ్రీనివాస్,గుజ్జునూరి వెంకన్న, సంయుక్త కార్యదర్శులుగా కాల్సాని ప్రభాకర్,లింగాల శ్రీనివాస్,వేముల శ్రీనివాస్, గుండ్రపల్లి రవీందర్,బూర రాజేష్,గౌరవ సలహాదారులుగా దీకొండ వెంకన్న,సట్ల భిక్షపతి,ఓరుగంటి సూరయ్య,నవనందుల శ్రీనివాస్,చెట్టబోయిన యాకయ్య ,పప్పుల వెంకన్న,పోలేపల్లి వెంకటేశ్వర్లు,కుంచాల నవీన్,ఆడెపు బాలకృష్ణ, కార్యవర్గ సభ్యులుగా చాగంటి జంపయ్య,పప్పుల శ్రీశైలం,బైస ఉపేందర్, దేవులపల్లి మల్లయ్య,సింగంశెట్టి యాకన్నలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ఈ సందర్భంగా ఉద్యమకారులందరూ మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమం తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర సాధన కోసం ఎన్నో కేసులకు బలిపడి,లాఠీ దెబ్బలు తిని ఉద్యమాలు చేసి తెలంగాణ రాష్ట్ర సాధనలో భాగస్వాములయినందుకు సంతోషం వ్యక్తం చేస్తున్నామని అన్నారు.అనంతరం తెలంగాణ ఉద్యమ





సమయంలో టవర్ ఎక్కి ప్రాణ త్యాగానికి సిద్ధపడిన లింగాల శ్రీనివాస్ ను ఉద్యమ కారులందరు శాలువాతో సత్కరించారు.

# జన హృదయ నేత కుమారన్న

### ఘనంగా జయంతి వేడుకలు

### కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బొల్లు దేవేందర్ ముదిరాజ్

తాడ్వాయి సెప్టెంబర్ 29మేజర్ న్యూస్ సూర్య: జనహృదయనేత కుమార్ అన్నా అని పార్టీలో అంచెలంచెలుగా ఎదిగి ప్రజల గుండెల్లో స్థానం సంపాదించుకున్న కుమార అన్న అని తాడ్వాయి మండల అధ్యక్షు లు బొల్లు దేవేందర్ ముదిరాజ్ అన్నారు.ఆదివారం మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో నాయకులతో కలిసి కాంగ్రెస్ పార్టీ ములుగు జిల్లా మాజీ అధ్యక్షులు నల్లెల కుమారస్వామీ జయంతి సందర్భంగా వారి చిత్ర పటానికి పూల మాల వేసి నివాళులు అర్పించి అనంతరం



మండల కేంద్రంలోని ప్రభుత్వ దావఖానలో పండ్లు పంపిణి చేశారు.ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ ములుగు జిల్లా మాజీ అధ్యక్షులు నల్లెల కుమారస్వామీ ఈరోజు మన మధ్యలో లేకపోవడం చాలా బాధాకరం అని ఆయన మరణం కాంగ్రెస్ పార్టీ కి తీరని లోటు అని అన్నారు. ప్రజలకు ఆయన చేసిన సేవలను స్మరించుకుంటూ 2 నిమిషాలు మౌనం పాటించారు.ఈ కార్యక్రమంలో మేడారం ఉత్సవ కమిటీ చైర్మన్ అరేం లచ్చుపటేల్,సహకార సంఘం మాజీ చైర్మన్ పాక సాంబయ్య,బ్లాక్ కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు ఎండి ముజఫర్, తాడ్వాయి మాజీ సర్పంచ్ ఇర్ప సునీల్ దొర,మండల ఉపాధ్యక్షులు ఇప్ప నాగేశ్వర్ రావు,మాజీ సర్పంచ్ బెజ్జురి శ్రీనివాస్, సింగిల్ విండో డైరెక్టర్లు యానాల సిద్ది రెడ్డి, రంగరబోయిన జగన్, కిసాన్ సెల్ మండల అధ్యక్షులు భూషబోయిన రవి కుమార్,గ్రామ కమిటీ అధ్యక్షులు పాక రాజేందర్, మండల నాయకులు అనుమాండ్ల రాజిరెడ్డి , గంట సాయి రెడ్డి,ఆలేటి జైపాల్ రెడ్డి,నునావత్ శ్రీను పాల్గొన్నారు.

# చెరుకూరుకు భారీ చరిత్రేనా

### బయటపడ్డ పురాతన విగ్రహాలు ,

### బెల్లం బట్టి తయారీ కేంద్రాల ఆనవాళ్లు





వాజేడు సెప్టెంబర్ 29 మేజర్ న్యూస్ సూర్య: ములుగు జిల్లా వాజేడు మండలంలోని చెరుకూరు గ్రామంలో పురాతన విగ్రహాలు బయటపడ్డాయి. స్థానికుల కథనం ప్రకారం వేల సంవత్సరాల నుంచి చెరుకూరు ప్రాంతంలో గుడి గోపురాలు ఉండేవని అవి క్రమేపి కనుమరుగైపోయి ఇప్పుడు కురుస్తున్న



భారీ వర్షాలకు రాతి విగ్రహాలు బయటకు వస్తున్నాయని ఆ విగ్రహాలను గమనించిన స్థానికులు చెబుతున్నారు . బయట పడ్డ విగ్రహాలకు దీప నైవేద్యాలు సమర్పించి పూజలు కొనసాగిస్తున్నారు. కొన్ని సంవత్సరాల క్రితం ఏర్పాటు చేసిన విగ్రహాలు బయటకు రావడంతో వాటిని పురావస్తు శాఖ పరిశీలించి అవి ఎన్ని సంవత్సరాల క్రితం ఏర్పాటు చేశారో తెలుసుకోవాలని ఉత్సాహంతో స్థానికులు ఉన్నారు. అంతేకాకుండా చెరుకూరు పరిసర ప్రాంతాలలో బెల్లం బట్టి తయారు కేంద్రాలను పురాతన కాలంలో ఏర్పాటు చేశారని వాటికి సంబంధించిన ఆనువాళ్లు కూడా ఉన్నట్టు , ఇవి రామప్ప ఆలయం నిర్మించిన కాలంనాటివిగా స్థానికులు చెప్తున్నారు .ఏది ఏమైనప్పటికీ పురావస్తు శాఖ అధికారులు స్పందించి ఈ చెరుకూరు గ్రామానికి ఎంత చరిత్ర ఉందనేది తెలియాల్సిన అవసరం ఉంది,

---

## సీపీఆర్ ప్రక్రియ పై ప్రతీ ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలి

### వరంగల్ ఎంపి డాక్టర్ కడియం కావ్య




వరంగల్ ప్రతినిధి సెప్టెంబర్ 29 సూర్య : వరంగల్ కాకతీయ మెడికల్ కళాశాలలో వరల్ హార్ట్ డే సందర్భంగా శ్రీనివాస హార్ట్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో విద్యార్థుల కోసం ఏర్పాటు చేసిన సీపీఆర్ అవగాహన కార్యక్రమానికి ఎంపీ డాక్టర్ కడియం కావ్య ముఖ్య అతిథిగా హాజరయ్యారు.సిపిఅర్ అవగాహన కార్యక్రమంలో ఎంపీ కడియం కావ్య మాట్లాడుతూ విద్యార్థులు తప్పనిసరిగా సీపీఆర్ విధానంపై అవగాహన కలిగి ఉండాలని అన్నారు.హార్ట్ ఎటాక్ కు గురైన వ్యక్తి ఆపస్మారక స్థితిలోకి వెళ్ళినప్పుడు సీపీఆర్ చేయడం ద్వారా ఆ వ్యక్తి ప్రాణాలు కాపాడే అవకాశం ఉంటుందని వివరించారు. ప్రస్తుత రోజులలో వయసుతో సంబంధం లేకుండా గుండె సంబంధిత వ్యాధులు వస్తున్నాయని కావున ప్రతీ ఒక్కరూ గుండె ఆరోగ్యం పట్ల జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.మానవ శరీరంలో అతి ముఖ్యమైన అవయవాలలో గుండె ఒకటని తెలిపారు. గుండె పనితీరుపై ఆధునిక జీవనశైలి, ఆహారపు అలవాట్లు తీవ్రమైన ప్రభావం చూపుతున్నాయని అన్నారు. కావున గుండె ఆరోగ్యంపై అప్రమత్తంగా ఉండాల్సిన అవసరం ఉందని వెల్లడించారు.అనంతరం శ్రీనివాస హార్ట్ ఫౌండేషన్ వారు ప్రజలకు, విద్యార్థుల కు సిపిఅర్ పై అవగాహన సదస్సులు నిర్వహించడం సంతోషకరమైన విషయమని వారిని అభినందించారు.ఈకార్యక్రమంలో మాజీ డీఎం అండ్ హెచ్ వో సాంబశివ రావు, కార్డియాలజీ వైద్యులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



---

# నిఘా నీడలో ఏటూరు నాగారం

### 33 సీసీ కెమెరాలు ఏర్పాటు

### ఏటూరు నాగారం ఎస్ఐ ఎస్.కె. తాజుద్దీన్

ఏటూరు నాగారం. సెప్టెంబర్ 29. మేజర్ న్యూస్ సూర్య :ఏటూరు నాగారం మండల కేంద్రా తొ పాటు మండలంలోని ఆయా గ్రామలు ప్రధాన కూడలిలో పోలీస్ నిఘా వ్యవస్థను పటిష్ఠం చేయడానికి 36 సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడం జరిగింది.ఒక్క సీసీ కెమెరా 100 మంది పోలీస్ లతో సమానం.నేరాలు నియంత్రించడంలో నిందితులను గుర్తించడంలోసీసీ కెమెరాలు ఎంతగానో ఉపయోగపడతాయి.ములుగు జిల్లా ఎస్పీ శబరీష్. ఏటూరు నాగారం ఏ ఎస్పీ శివ ఉపాధ్యాయ అదేశాల మేరకు సిఐ అనుముల శ్రీనివాస్ గారి సూచనలతో మండలంలో సి సి కెమెరాలు ఏర్పాటు చేసి నిత్యం పర్యవేక్షణ చేయడం జరుగుతుంది.ములుగు జిల్లా వ్యాప్తంగా అన్ని మండలాలలో మారుమూల గ్రామీణ ప్రాంతాలలో సైతం. సరిహద్దు ప్రాంతాలలో సైతం సీసీ కెమెరాలు ఏర్పాటు చేసి పోలీస్ శాఖ ఆధ్వర్యంలో అనునిత్యం పర్యవేక్షణ చేస్తున్నామన్నారు.శాంతి భద్రతలను కాపాడుతూ ప్రజారక్షణ ధ్యేయంగా ప్రజలతో మమేకమవుతూ ఫ్రెండ్లీ పోలీస్ గా వ్యవహరిస్తూ నేరాలను నియంత్రించడం కోసం పోలీస్ శాఖ ఎల్లవేళలా సిద్ధంగా ఉండి పనిచేయడం జరుగుతుంది.గ్రామాలలో కొత్త వ్యక్తులకు ఆశ్రయం కల్పించవద్దు. ఎవరైనా



అనుమానాస్పదంగా కనిపిస్తే తమకు సమాచారం అందించాలని 100 డయల్ చేయాలని తెలిపారు. యువత క్షణికావేశాలకు లోనై తమ బంగారు భవిష్యత్తును డ్రగ్స్ మత్తు పదార్థాలకు అలవాటై తమ జీవితాలు నాశనం చేసుకోవద్దు అన్నారు. ప్రతి కదలికలను నిఘ నేత్రం తొ పర్యవేక్షణ చేస్తున్నామన్నారు.

---

# 30న సీనియర్ సిటిజన్స్ కి సన్మానం

నర్సంపేట సెప్టెంబర్ 29 మేజర్ న్యూస్ (సూర్య): పట్టణంలోని స్థానిక ఎంఆర్వో కార్యాలయంలోని సిటిజన్ కార్యాలయ ఆవరణలో ఈ నెల 30 న అంతర్జాతీయ వయోవృద్ధుల వారోత్సవములలో భాగంగా, సీనియర్ సిటీజన్స్ కార్యవర్గం సభ్యులు , తెలంగాణ విశ్రాంత ఉద్యోగుల సంఘం కార్యవర్గం సభ్యులు సంయుక్తంగా సీనియర్ సిటిజన్లకు సన్మానం చేస్తున్నట్లు నిర్వాహకులు ఒక ప్రకటనలో లో తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా,డివిజన్ స్థాయి అధికారురులను ఆహ్వానిస్తున్నా మని ,వీరి సమక్షంలో నర్సంపేట డివి జన్ స్థాయిలో సీనియర్ సిటిజన్ల నుండి ముగ్గురికి ,విశ్రాంత ఉద్యో గుల నుండి ముగ్గురికి సంయు క్తంగా సోమవారం ఉదయం 10 గంటలకు గోక చంద్రయ్య, నాడెం సారయ్య,కీసరి నారాయణరెడ్డి, మాదాసి కట్టయ్య,బోయిన పెళ్లి ఆం డాలమ్మ, కొండబత్తుల కొమురమ్మ లను సన్మానించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ సిటిజెన్ల అధ్యక్షకార్య దర్శులు నల్లా మనోహర్ రెడ్డి,ఎం వి రామారావు,గౌరవ అధ్యక్షులు ఎర్ర జగన్మోహన్ రెడ్డి విశ్రాంత ఉద్యోగుల అధ్యక్ష కార్యదర్శులు కోడం ఈశ్వరమూర్తి ,గండి లింగయ్య గౌడ్, కార్యర్గం సభ్యులు అందరూ సంయుక్తంగా నిర్వహిస్తున్నారని ,కావున సీనియర్ సిటిజన్ లు, విశ్రాంత ఉద్యోగులు అధికసంఖ్యలో పాల్గొనాలి.



## యాదగిరి కుటుంబానికి ఆర్థిక సహాయం

### అందించిన యుపిఎస్ ఉపాధ్యాయులు



నెల్లికుదురు సెప్టెంబర్ 29 మేజర్ న్యూస్(సూర్య) మండలంలోని శ్రీరామగిరి గ్రామానికి చెందిన విశ్రాంత ఉపాధ్యాయులు గంధసిరి యాదగిరి అనారోగ్యంతో ఇటీవలమృతిచెందడంతో యుపిఎస్ పాఠశాల ఉపాధ్యాయులుతమ వంతు సహాయంగా యాదగిరి కుటుంబానికి ఆదివారం 5000 ఆర్థిక సహాయం అందించారు. అందించిన వారిలో ప్రధానోపాధ్యాయులుబి సాయి లు, విలియమ్స్,భాగ్యమ్మ,యాదగిరి,కవిత,శ్రీనివాస్ రెడ్డి, నరసింహారెడ్డి,సుధాకర్ తదితరులు ఉన్నారు.

## రాధా స్టీల్స్ యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలి

### బిఆర్ ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు లక్ష్మీ నారాయణ



మంగపేట, సెప్టెంబర్29, సూర్య(మేజర్ న్యూస్):గత ఆరు నెలలుగా బిల్ట్ ప్రహారిని ఆనుకొని వీధి వ్యాపారాలు చేస్తున్న షాపుల నుండి అక్రమంగా విద్యుత్ వినియోగాన్ని వాడుతున్న రాధా స్టీల్స్ యజమాన్యంపై వెంటనే చర్యలు తీసుకోవాలని మంగపేట బిఆర్ ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు కుడుముల లక్ష్మీ నారాయణ అన్నారు. అక్రమంగా విద్యుత్ వినియోగిస్తున్నారని తెలుసుకుని వెళ్లిన విద్యుత్ ఏఈ ప్రశాంత్ పై మరియు న్యూస్ కవరేజ్ కి వెళ్లిన విలేకరులపై, ఆ సంస్థకు చెందిన సెక్యూరిటీతో పాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు దౌర్జన్యం చేయడం పట్ల మండిపడ్డారు. రాధా స్టీల్స్ యాజమాన్యంపైన, న్యూస్ కవరేజ్ కోసం వెళ్లిన విలేకరులపై దౌర్జన్యం చేసిన, కాంగ్రెస్ పార్టీ నాయకులపై చట్ట పరమైన చర్యలు తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో బీఆర్ ఎస్ మండల ప్రధాన కార్యదర్శి గుండేటి రాజుయాదవ్, మండల నాయకులు చిట్టిమల్ల సమ్మయ్య, మండల సోషల్ మీడియా ఇంచార్జ్ గుడివాడ శ్రీహరి మరియు నాయకులు బుట్టో, యర్రంశెట్టి రవి, మూగల రమేష్, సాధనపల్లి రవి, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా నల్లెల

## కుమారస్వామి జయంతి వేడుకలు



మంగపేట, సెప్టెంబర్ 29, సూర్య(మేజర్ న్యూస్):మంగపేట మండల కేంద్రంలోని వై ఎస్ ఆర్ సెంటర్ లో కాంగ్రెస్ పార్టీ మాజీ జిల్లా అధ్యక్షుడు నల్లెల కుమార స్వామి 64 జయంతి వేడుకలను మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మైల జయరామ్ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి మిఠాయిలు పంపిణీ చేశారు. అనంతరం ప్రభుత్వ పాఠశాలలో మరియు వృద్ధాశ్రయంలో ఫ్రూట్స్, బ్రెడ్ ప్యాకెట్లు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.




## ఘనంగా ప్రపంచ వయోవృద్ధుల దినోత్సవం

### చెన్నారావుపేట మండల కేంద్రంలో ర్యాలీ

చెన్నారావుపేట సెప్టెంబర్ 29 (సూర్య మేజర్ న్యూస్): ప్రపంచ వైయవృద్ధుల దినోత్సవాన్ని ఆదివారం ఘనంగా నిర్వహించారు. చెన్నారావుపేట మండల కేంద్రంలో వయోవృద్ధుల సంక్షేమ సంఘం ఆద్వర్యంలో ర్యాలీని చేపట్టారు.ఈ ర్యాలీ జాగృతి విద్యానికేతన్ పాఠశాల నుండి ఎస్ బి ఐ బ్యాంకు వరకు కొనసాగింది. వృద్ధులు ప్లే కార్డ్ లు చేత పట్టుకొని నినాదాలు చేస్తూ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వయోవృద్ధుల సంక్షేమ సంఘం అధ్యక్షులు ఈగ సత్యనారాయణ మాట్లాడుతూ వయోవృద్ధులకు చెన్నారావుపేట మండల కేంద్రంలో డే కేర్ సెంటర్ అవసరం ఉందని దీనిని త్వరలో ప్రభుత్వం ఏర్పాటు చేయాలన్నారు. దీని వలన వృద్ధులకు ఎంతో మేలు కలుగుతుందని అన్నారు. ప్రధాన కార్యదర్శి, కవి ములుక సాంబయ్య మాట్లాడుతూ సంఘం అభివృద్ధి కొరకు అనేక సూచనలు చేశారు. వృద్ధుల ఆరోగ్యం జీవితం పట్ల భరోసాను జాగ్రత్తలను సూచిస్తూ అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో వరంగంటి మల్లయ్య, పత్తి అనంతరెడ్డి, వరంగంటి కుమారస్వామి, ముత్యం సాంబయ్య, గట్ల కృష్ణ, కంది నారాయణరెడ్డి, తోట ఆనందం, కోరె కట్టయ్య దొనికెల వీరయ్య, మర్రి సాంబయ్య, పత్తి సంజీవరెడ్డి, సిద్ధ కుమారస్వామి, తదితరులు పాల్గొన్నారు.

### కెవ్ల నాయక్ చిత్రపటానికి శ్రద్ధాంజలి ఘటించిన ఇనుగుర్తి మండల బీఆర్ఎస్ నాయకులు



ఇనుగుర్తి, సెప్టెంబర్ 29, మేజర్ న్యూస్ (సూర్య): మహబూబాబాద్ మాజీ ఎమ్మెల్యే శంకర్ నాయక్ తండ్రి కెవ్లా నాయక్ ఇటీవల అనారోగ్యంతో మృతిచెందగా ఇనుగుర్తి మండలానికి చెందిన బీఆర్ఎస్ నాయకులు ఆదివారం ఆయన దశ దిన కర్మకు హాజరై కెవ్లా నాయక్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు.అనంతరం శంకర్ నాయక్ కుటుంబాన్ని పరామర్శించారు.ఈ కార్యక్రమంలో ఇనుగుర్తి మండల బీఆర్ఎస్ నాయకులు,పార్టీ ప్రధాన కార్యదర్శి గండు నాగయ్య,మండల నాయకులు నవనందుల శ్రీనివాస్, కూటికంటి మధు,వేముల శ్రీనివాస్,ఓరుగంటి సూరయ్య,లింగాల శ్రీనివాస్,పప్పుల వెంకన్న,గుండ్రపల్లి శ్రీను,బైస ఉపేందర్,గుండపల్లి రవీందర్,పప్పుల శ్రీశైలం పాల్గొన్నారు.

## మురుగునీటి సమస్యను వెంటనే పరిష్కరించండి



కాజీపేట సెప్టెంబర్ 29 మేచర్ న్యూస్ (సూర్య): కాజీపేట రహమత్ నగర్ కాలనీ సందర్శించిన సిపిఐ నాయకులు. వర్షాకాలంలో మురునీటి సమస్య ఎక్కువై ఎఫ్.సి.ఐ గోదాం వారు నిర్మించిన ప్రహరీగోడ వలన కాలనీ వారు వాడిన మురుగు నీటి సమస్య ఎక్కడికక్కడే నీటి నిలువ ఉండడంవల్ల దోమలు విపరీతం స్త్వర విహారం చేస్తున్నాయని, అనేక మంది తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని కాలనీవాసులు ఆవేదన వ్యక్తం చేశారు. దీనివలన దేంగు, మలేరియా వైరల్ ఫీవర్ మరియు స్థానిక కాలనీలో ఉన్న బోర్లలో. మురుగునీరు రావడం వలన వాడుకునేందుకు ఇబ్బంది అవుతుందని కాలనీవాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మరొకపక్క వర్షం వస్తే నీళ్లు రోడ్లమీదకు వచ్చి అదేవిధంగా పాములు కూడా వస్తున్నాయని స్థానిక ప్రజలు భయభ్రాంతులకు గురవుతున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. అధికారులకు ప్రజా ప్రతినిధులకు ప్రజలు ఎన్నిసార్లు విజ్ఞప్తి చేసినా కూడా ఈ సమస్య పరిష్కారం కావడం లేదు అని వారు. ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే మున్సిపల్ అధికారులు చొరవ తీసుకుని పరిష్కారం చేయాలని సిపిఐ జిల్లా కార్యదర్శి కర్రె బిక్షపతి డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి మద్దెల ఎల్లేష్, మండల కార్యదర్శి మునగాల బిక్షపతి, మాలోత్ శంకర్ నాయక్, బొట్టు బిక్షపతి, కజిపేట పూర్ణచందర్, మంద సుమన్ కాలనీవాసులు పాల్గొన్నారు.

## విద్యార్థులు పోటితత్వాన్ని పెంపొందించుకోవాలి



నెక్కొండ సెప్టెంబర్ 29: నెక్కొండ మండల కేంద్రంలో ప్రజ్ఞా కోచింగ్ సెంటర్లో నవోదయ టాలెంట్ టెస్ట్ నిర్వహించడం జరిగింది ఈ టాలెంట్ టెస్ట్ లో దాదాపుగా 58 మంది విద్యార్థులు పోటీ పరీక్షలో పాల్గొనడం జరిగింది ఇట్టి కార్యక్రమంలో విద్యార్థులను ఉద్దేశించి ప్రిన్సిపాల్ , అంబేద్కర్ యువజన సంఘం వరంగల్ జిల్లా అధ్యక్షులు మాంకాల యాదగిరి మాట్లాడుతూ విద్యార్థులు పోటీతత్వాన్ని పెంపొందించుకోవాలని విద్యాభివృద్ధిలో ముందుకు సాగి ఉన్నత శిఖరాలను చేరుకోవాలని సమాజానికి, తల్లిదండ్రులకు మంచి పేరు తేవాలని విద్యను మించిన ఆయుధం లేదన్నారు, టాలెంట్ టెస్టులో గెలుపొందిన విద్యార్థులకు ప్రథమ ఎస్ యశ్వంత్ జే అకిరా నందన్,ద్వితీయ ఎం మనస్విని,తృతీయ బి మోక్షజ్ఞ నాలుగవ ఎం మనస్విని మరియు ఐదవ ర్యాంకు ఎం రిషీకు లకు బహుమతి ప్రధానం చేయడం జరిగింది, ఇట్టి కార్యక్రమంలో ఎగ్జామినేషన్ ఇంచార్జ్ కర్నాటి ఉష, అడ్మిషన్ ఇంచార్జ్ కంటె సంధ్యారాణి ఉపాధ్యాయులు డి దేవేందర్ ,బి మధుకర్, విద్యార్థిని విద్యార్థులు మరియు తల్లిదండ్రులు పాల్గొన్నారు

## కందునూరి కొమురయ్య వర్ధంతి సందర్భంగా


## ఇనుగుర్తి వాలీబాల్ పూర్వ క్రీడాకారుల ఆత్మీయ సమ్మేళనం

ఇనుగుర్తి, సెప్టెంబర్ 29, మేజర్ న్యూస్ (సూర్య): ఇనుగుర్తి మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో కందునూరి నాగయ్య ఆధ్వర్యంలో కందునూరి కొమురయ్య 12వ వర్ధంతి సందర్భంగా ఆదివారం వాలీబాల్ ఆటకు చెందిన పూర్వ క్రీడాకారులతో ఆత్మీయ సమ్మేళనాన్ని ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమానికి భారత వాలీబాల్ మాజీ కెప్టెన్ కన్నా వెంకటనారాయణ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. 1950వ సంవత్సరం నుండి అంతర్జాతీయ,జాతీయ,రాష్ట్ర, జిల్లా స్థాయి వాలీబాల్ క్రీడల్లో పాల్గొన్న క్రీడాకారులు సమావేశానికి హాజరయ్యారు. ఇందులో భాగంగా పూర్వ వాలీబాల్ క్రీడాకారులు అందరూ కందునూరి కొమురయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.అనంతరం కన్నా వెంకటనారాయణ మాట్లాడుతూ ఇనుగుర్తి పేరును వాలీబాల్ క్రీడల ద్వారా దేశమంతా తెలిసేలాగా,వాలీబాల్ కు చిరునామా ఇనుగుర్తి అని గర్వంగా చెప్పుకునే విధంగా చేసిన కందునూరి కొమురయ్యకు జీవితాంతం కృతజ్ఞుడై ఉంటాను అన్నారు.వాలీబాల్ ఆటలో పాల్గొన్న ప్రతి ఒక్కరు కందునూరి కొమురయ్యను స్మరించుకోవాలని అన్నారు.అదేవిధంగా పూర్వ వాలీబాల్ క్రీడల్లో పాల్గొని గత కొద్ది కాలం క్రితం మరణించిన వారందరినీ స్మరించుకొని వారి చిత్రపటాలకు నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమంలో తాళ్లపెళ్లి సాంబయ్య,సట్ల



సోమయ్య,కన్నా సాంబయ్య,సట్ల బిక్షం,ఒద్దిరాజు వినయ్ బాబు,మైబు రెడ్డి, నేలకొండ చారి,కందునూరి కుమారస్వామి,రవీందర్,ఎస్ఎమ్ హుస్సేన్,గీత, లత,భాగ్యమ్మ వీరితోపాటు మరికొందరు పూర్వ వాలీబాల్ క్రీడాకారులు మరియు ప్రజా ప్రతినిధులు,గ్రామస్థులు పాల్గొన్నారు.

# పాండవుల గుట్ట అద్భుతమైన పర్యాటక ప్రాంతం



సందర్శనకు వచ్చే పర్యాటకుల కోసం అన్ని ఏర్పాట్లు

అన్ని హంగులతో పాండవుల గుట్టను పర్యాటక ప్రాంతంగా అభివృద్ధి చేస్తాం

పర్యాటక శాఖ ఆధ్వర్యంలో పాండవుల గుట్టకు ప్రచారం

జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ

జిల్లా ఎస్పీ కిరణ్ ఖరె తో కలిసి పాండవులు గుట్టపై ట్రెక్కింగ్

ఉత్సాహంగా వీకెండ్‌లో జిల్లా అధికారులు



భూపాలపల్లి సూర్య ప్రతినిధి సెప్టెంబర్ 29 మేజర్ న్యూస్: రేగొండ పాండవుల గుట్ట అద్భుత పర్యాటక ప్రాంతమని గుట్టలను పర్యాటక ప్రాంతంగా అభివృద్ధి చేయడానికి అన్ని చర్యలు చేపట్టనున్నట్లు జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అన్నారు. వీకెండ్ ఆదివారం జిల్లా కలెక్టర్ ఎస్పి కిరణ్ ఖరే తో కసిలి పాండవుల గుట్టను సందర్శించి ఉల్లాసంగాట్రెక్కింగ్ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఈ ప్రాంతంలో నిసాంస్కృతిక, చారిత్రక ప్రాముఖ్యతను దృష్టిలో పెట్టుకొని పర్యాటకులను ఆకర్షించేలాగా ముఖ్యమైన కార్యాచరణ ప్రణాళికలను రూపొందించనున్నట్లు తెలిపారు. పర్యాటకులకు మౌలిక సదుపాయాలు కల్పన, పర్యాటకుల సౌకర్యార్థం రోడ్లు, పార్కింగ్ స్థలాలు, రిసాట్స్ తదితర సౌకర్యాలు కల్పనతో పాటు పర్యాటకులు రాత్రి బసచేసేందుకు కాటేజిలు తదితర సౌకర్యాలు కల్పనకు చర్యలు చేపట్టనున్నట్లు తెలిపారు. పాండవుల గుట్ట అద్భుతమైన పర్యాటక ప్రాంతమని ఈ ప్రాంతాన్ని అభివృద్ధి చేసేందుకు మంచి అవకాశం ఉందని అన్నారు. మన రాష్ట్రం నుండే కాకుండా దేశ, విదేశాల నుండి అత్యధికంగా పర్యాటకులను ఆకర్షించడానికి తద్వారా ఈ ప్రాతం పర్యాటక ప్రాంతంగా అభివృద్ధి జరగడం వల్ల ఈ ప్రాంత యువతకు ఉపాధి అవకాశాలు లభిస్తాయనని అన్నారు. పాండవుల గుట్ట చారిత్రక ప్రాముఖ్యత ఉన్న ప్రాంతం కాబట్టి, ఇక్కడి రాత్రి శిల్పాలు, పాండవుల కాలం నాటి నిర్మాణాలను కాపాడటంతో పాటు గుట్టలు దెబ్బతినకుండా రక్షించేందుకు అవకాశం ఉన్నట్లు తెలిపారు. ఈ ప్రాంతాన్ని పర్యాటకులకు, చరిత్ర ప్రియులకు పరిచయం చేయడానికి రాష్ట్ర పర్యాటక శాఖ ద్వారా విస్తృత ప్రచారం చేస్తామని, అలాగే సాంస్కృతిక ప్రదర్శనలు, ఉత్సవాలు నిర్వహించడం ద్వారా ఈ ప్రాంత పర్యాటక ఆకర్షణను పెంచడానికి అవకాశం ఉన్నట్లు తెలిపారు. పర్యాటకులు పెద్ద సంఖ్యలో వచ్చే విధంగా పాండవుల గుట్ట పర్యటనకు ప్రత్యేక ప్యాకేజీలు రూపొందించడానికి ప్రతిపాదనలు సిద్ధం చేయనున్నట్లు తెలిపారు. అదేవిధంగా గైడ్ సేవలు, ట్రెక్కింగ్ సాంస్కృతిక కార్యక్రమాలను కూడా జత చేసే అంశాలపై ప్రణాళికలు తయారు చేయనున్నట్లు ఆయన తెలిపారు.పర్యావరణ పరిరక్షణలో భాగంగా ఈ ప్రాంతం పరిసరాలు, ప్రకృతి సంపదను కాపాడటానికి, పర్యాటకులు జాగ్రత్తలు తీసుకోవడానికి అవకాశం ఉంటుందని అన్నారు. సందర్శించిన పర్యాటకులు గుర్తుగా తీసుకెళ్లడానికి స్మారక వస్తువులు, స్థానిక హస్తకళలు అందించే స్టోర్లు ఏర్పాటు చేయడం వల్ల స్థానిక ఆర్థిక వ్యవస్థకు దోహదపడుతుందని అన్నారు. ఈ విధంగా చర్యలు తీసుకుంటే పాండవుల గుట్ట పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చెందుతుందని ఆయన పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో డిపిఆర్వో శ్రీనివాస్, ఆర్డిఓ మంగిలాల్, భూపాలపల్లి, డీఎస్పీ అవిరినేని సంపత్ రావు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ భూమి కబ్జా

## కాపాడాలని సోషల్ మీడియాలో వినతుల వెల్లువ



నెక్కొండ సెప్టెంబర్ 29: నెక్కొండ పట్టణంలోని 11 వ వార్డులో హనుమాన్ దేవాలయం సమీపంలో విలువైన ప్రభుత్వ భూమి కబ్జా కి గురయిందని హనుమాన్ నగర్ కాలనీవాసులు కోరుతున్నారు. హనుమాన్ బజార్ లోని ట్రాన్స్ఫార్మర్ వద్ద ప్రభుత్వ భూమి సుమారుగా 180 గజాల స్థలం ఉంది. తూర్పుకు , ఉత్తరానికి గ్రామపంచాయతీ సిసి రోడ్డు హద్దులు కాగా మరో రోడ్డు వైపుల జంపాల శ్రీనివాస్ అనే ప్రైవేట్ వ్యక్తి భూమి ఉంది.అట్టి ప్రభుత్వ భూమికి గతంలో తాజా మాజీ సర్పంచ్ సొంటి రెడ్డి యమున రంజిత్ రెడ్డి, దివంగత మాజీ వైస్ ఎంపీపీ రామారపు పుండరీకం చొరవ తీసుకొని ప్రభుత్వ భూమి అన్యాక్రాంతం కాకుండా హద్దులు ఏర్పాటు చేసి ఫెన్సింగ్ నిర్మించి ఆది ప్రభుత్వ భూమి అని బోర్డు ఏర్పాటు చేయించారన్నారు. .కానీ అట్టి ఫెన్సింగ్, బోర్డును ఏడాది క్రితం యాదవ సంఘానికి చెందిన పలువురు ఎత్తుగడలో భాగంగా కబ్జా చేసే ప్రయత్నాలలో మునిగిపోయారని హనుమాన్ బజార్ కి చెందిన సూలం సారయ్య ఆరోపించారుఈ ప్రభుత్వ భూమిని ఆనుకొని ఉన్న జంపాల శ్రీనివాస్ కు చెందిన 76 గజాల స్థలం మాత్రమే ఉండగా అమ్ముకున్నారని, కొనుగోలు చేసిన వారి నుండి యాదవ సంఘానికి చెందిన కొందరు 76 గజాలు మాత్రమే కొనుక్కొని దీన్ని వెంబడి ఉన్న ప్రభుత్వ భూమిని కలుపుకొని 130 గజాలుగా రిజిస్ట్రేషన్ చేసుకుని అట్టి మొత్తం ప్రభుత్వ భూమిని ఆక్రమించేందుకు ప్రయత్నం చేస్తున్నారన్నారు.. కావున అట్టి ప్రభుత్వ భూమిని పంచాయతీ కార్యదర్శి చోద్యం చూస్తూ మిన్నకుండి పోయారన్నారు. అధికారులు ఈ భూమిని కాపాడి గ్రామపంచాయతీ ఆధీనంలోకి వచ్చేలా సత్వర చర్యలు తీసుకొని ఫెన్సింగ్ ఏర్పాటు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు.

## ప్రతీ మండల కేంద్రంలో ప్రజావాణి నిర్వహించాలి

### రాజమల్ల సుకుమార్



మంగపేట, సెప్టెంబర్ 29, సూర్య(మేజర్ న్యూస్):ప్రతీ సోమవారం జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో నిర్వ హించే ప్రజావాణి కార్యక్రమాన్ని జిల్లాలోని అన్ని మండల కేం ద్రాల్లో నిర్వహించేలా కలెక్టర్ చొరవ చూపాలని తెలంగాణ మాల మహానాడు జిల్లా అధ్యక్షు డు మరియు జిల్లా ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులు రాజమల్ల సుకుమార్ ఆదివారం ఒక ప్రకటనలో కోరారు. జిల్లా కేంద్రానికి మంగపేట, ఎటునాగారం కన్నాయిగూడెం, వాజేడు, నూగురు వెంకటాపురం మండలాలు సుమారు 100 నుంచి 70 కిలోమీటర్ల దూరంలో ఉన్నాయని ఈ మండలాల్లోని పేద ప్రజలు ఆర్థిక ఇబ్బందుల కారణంగా ములుగు జిల్లా కేంద్రానికి వెళ్లి సమస్యలను కలెక్టర్ దృష్టికి తీసుకుని వెళ్లలేకపోతున్నారని అన్నారు. దీనిని దృష్టిలో పెట్టుకొని జిల్లా కలెక్టర్ ప్రతీ మండలంలో ప్రజావాణి కార్యక్రమం నిర్వహించాలని కోరారు.

## చెన్నారావుపేటకు పర్మినెంట్ పంచాయతీ కార్యదర్శిని నియమించాలి

### చెన్నారావుపేట మాజీ వైస్ ఎంపీపీ, మాజీ సర్పంచ్ కంది కృష్ణారెడ్డి



చెన్నారావుపేట సెప్టెంబర్ 29 (సూర్య మేజర్ న్యూస్): చెన్నారావుపేట గ్రామానికి పర్మినెంట్ పంచాయతీ కార్యదర్శిని నియమించాలని చెన్నారావుపేట మాజీ వైస్ ఎంపీపీ, మాజీ సర్పంచ్ కంది కృష్ణారెడ్డి కోరారు. ఈ మేరకు వరంగల్ జిల్లా కలెక్టర్ సత్య శారదా దేవికి ఫిర్యాదు చేసినట్లు ఆయన ఆదివారం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. చెన్నారావుపేట గ్రామంలో 15 వందల గృహాలు 5 వేల మంది జనాభా కలిగి ఉన్నారన్నారు. గత 5 సంవత్సరాల కాలవ్యవధిలో దాదాపు 8 మంది ఇతర గ్రామపంచాయతీల కార్యదర్శులు ఇన్చార్జి పంచాయతీ కార్యదర్శులుగా కొనసాగుతున్నారన్నారు. అంతేకాక కొద్ది నెలలు పనిచేస్తూ తిరిగి వెళ్ళిపోతున్నారని దీంతో ఇన్చార్జి పంచాయతీ కార్యదర్శుల పాలనతో గ్రామస్తులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. అంతేకాక గ్రామపంచాయతీలో పనిచేస్తున్న సిబ్బందికి సరైన సమయానికి జీతాలు అందక అనేక తంటాలు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే చెన్నారావుపేట గ్రామానికి పర్మినెంట్ పంచాయతీ కార్యదర్శిని నియమించి గ్రామంలో నెలకొన్న సమస్యలను పరిష్కరించే విధంగా కృషి చేయాలని ఆయన కోరారు.

## ఒకే వేదికగా కలుసుకున్న పూర్వ విద్యార్థులు

### 47 ఏళ్ల ఆప్యాయత



శాయంపేట, సెప్టెంబర్ 29,(సూర్య న్యూస్ ) :అది ఒక అపూర్వ కలయిక 47 ఏళ్ల క్రితం పాఠాలు చదివి, చదువు ముగించుకొనివెళ్లిపోయిన మిత్రులంతా ఆదివారం ఒక్కచోట కలిశారు. చిన్ననాటి జ్ఞాపకాలను ఒకరికొకరు చిన్నపిల్లలా మారి గుర్తు చేసుకున్నారు. మండల కేంద్రంలోని ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాలలో 1972 నుండి 1977 వరకు 6 వతరగతి నుండి పదో తరగతి వరకు చదువుకున్న విద్యార్థులంతా ఆదివారం మండల కేంద్రంలోని ఎస్ వీ కేకే ఫంక్షన్ హాల్ లో జరుపుకున్న పూర్వ విద్యార్థుల సమ్మేళనంలో కలుసుకున్నారు. ముందుగా తోటి మిత్రులు, తమకు విద్యార్థులు బోధించిన గురువులు మరణించగా, వారికి రెండు నిమిషాలు మౌనం పాటించి సంతాపం ప్రకటించారు. పూర్వ విద్యార్థి జీ. నరసింహ రాములు చేసిన చమత్కారాలతో, అల్లరి చేష్టలతో సభా ప్రాంగణంలో నవ్వులు విరబూసాయి. అనంతరం విద్యార్థులు పరిచయ కార్యక్రమం చేసుకున్నారు. తమకు విద్యాబుద్ధులు బోధించిన వేముల ప్రతాపరెడ్డి, బేరి యాదగిరి, జున్నుతుల ఆదిరెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, సాయన్న, ఎండి సర్వర్ లను పూలమాలలు, శాలువా, మెమొంటోలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు గొట్టిముక్కల ప్రభాకర్, బొద్దుల రాజసమ్మయ్య, పూజారి సుదర్శన్, రాజయ్య, బిక్షపతి, రవీందర్ రెడ్డి, రాజిరెడ్డి, చంద్రమౌళి, ప్రభాకర్, తదితరులు పాల్గొన్నారు.

## దసరా లోపు గౌడ కులస్తులకు

# ఎక్స్ గ్రేషియా బకాయిలు చెల్లిస్తాం

జనగామ అర్బన్, సెప్టెంబర్ 29 , మేజర్ న్యూస్: దసరా లోపు గౌడ కులస్తులకు ఎక్స్ గ్రేషియా బకాయిలు చెల్లిస్తామని, కుల గణన జరిగిన తర్వాతనే స్థానిక ఎన్నికలని రాష్ట్ర బీసీ రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. ఆదివారంలింగాల ఘనపురం లోని ఎంపీడీఓ కార్యాలయం వద్ద ఏర్పాటు చేసిన సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహాన్ని రాష్ట్ర బీసీ, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, ఎంపీ కడియం కావ్య, జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా, స్టేషన్ ఘనపూర్ శాసనసభ్యులు కడియం శ్రీహరి, ఇతర ప్రజాప్రతినిధులు, అధికారులతో కలిసి ఆవిష్కరించారు. అనంతరం బీసీ, ఎక్సైజ్ శాఖ ఆధ్వర్యంలోకాటమయ్య రక్షా కిట్స్ పంపిణీ కార్యక్రమం లో మంత్రి, ఎంపీ, కలెక్టర్, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే పాల్గొనగా వారి చేతుల మీదుగా గౌడ కులస్తులకు రక్షా కిట్స్ ని పంపిణీ చేశారు. ఈ సందర్భంగా బీసీ, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ దసరా లోపు గౌడ కులస్తులకు ఎక్సగ్రెషియా బకాయిలు చెల్లిస్తామన్నారు. మన హక్కు ల కోసం, సమస్య ల కోసం ఎల్లప్పుడూ కృషి చేస్తానని తెలిపారు. మనకి తెలియకుండానే మన పూర్వికుల పోరాట స్ఫూర్తి మనకు వస్తుందన్నారు .సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ పోరాటాలను ఆనాడు బాహ్య ప్రపంచానికి తెలియకుండా చేశారనిఈనాడు గౌడ కులుస్తులు చైతన్యమై పాపన్న ను మార్గదర్శకంగా తీసుకుంటున్నారని పేర్కొన్నారు. ఏ ఒక్క గౌడ కులస్తులు తాటి చెట్టు మీద నుండి పడకుండా వారి రక్షణ కోసం ప్రభుత్వం అలోచించి కాటమయ్య రక్షా కిట్స్ ని రూపొందించిందన్నారు. నిట్ వారు పరిశోధన లు జరిపి కాటమయ్య రక్ష కిట్స్ ని తయారు చేశారని చెప్పారు.2 సంవత్సరాలల్లో రాష్ట్రం లోని ప్రతీ ఒక్క గౌడ కులస్తులకు కాటమయ్య రక్ష కిట్స్ అందిస్తామన్నారు.ఈ కిట్స్ వాడకం గురించి శిక్షణ తీసుకోని దీనిని ఎలా వాడాలో అందరూ అవగాహన కలిగి ఉండాలన్నారు .కుల గణన జరిగిన తర్వాత నే స్థానిక ఎన్నికలు జరుగుతాయన్నారు .ఉపాధి అవకాశాలు మెరుగు పరచాలని అనేక కార్పొరేషన్ లను ఏర్పాటు చేశామని తెలిపారు. స్కిల్ డెవలప్మెంట్ యూనివర్సిటీ ద్వారా మరుగున పడుతున్న కుల వృత్తులకు మారుతున్న కాలానికి అనుగుణంగా సాంకేతిక శిక్షణ ఇచ్చి జీవన ఉపాధి అవకాశాలు మెరుగు పడేలా కృషి చేస్తామన్నారు.కుల వృత్తి ని అనుసరిస్తూనే మన బిడ్డలకు విద్య ను కూడా అందించాలని తెలిపారు. బిడ్డల చదువు విషయం లో ఏ తల్లిదండ్రులు నిర్లక్ష్యం చేయవద్దని పేర్కొన్నారు. ఉన్నతమైన విద్య తో కుటుంబ దిశా దశ మారుతుందని చెప్పారు. గ్రామీణ ప్రాంతాలలో ఉన్న 25 వేల పాఠశాల లో 1100 కోట్ల రూపాయలతో అమ్మ ఆదర్శ కమిటీ ల ద్వారా ఎన్నో అభివృద్ధి పనులను చేశామని చెప్పారు. పాఠశాలాన్నింటికి ఉచిత కరెంట్, తాగనీరు ఇస్తున్నామన్నారు. ప్రభుత్వం ఏర్పడగానే 19 వేల మంది టీచర్ లకు ప్రమోషన్ లు ఇచ్చామన్నారు .మహనీయుల విగ్రహం పెట్టడం తోనే సరిపెట్టవద్దని వారు చేసిన పోరాటాలను నిత్యం స్మరించు కోవాలన్నారు . వారి విగ్రహం చూసినప్పుడల్లా మనలో మార్పు రావాలని చెప్పారు.వరంగల్ ఎంపీ కడియం కావ్య మాట్లాడుతూ ఎన్నో పోరాటాలు చేసిన మహనీయులు మన జిల్లా ల్లో చాలా మంది ఉన్నారన్నారు. అందరికి గొప్ప చరిత్ర ఉందని చెప్పారు.ఆ చరిత్ర ప్రతి ఒక్కరికి తెలిసేలా తెలంగాణ సాధించుకున్నాక వారి జయంతి, వర్ధంతి కార్యక్రమాలను అధికారికంగా జరుపుకుంటు స్మరించు కుంటున్నామన్నారు .మహనీయుల చరిత్ర అడుగంటి పోకుండా వారిపోరాట పటిమలు భావి తరాలకు తప్పకుండా తెలుపాలన్నారు.ప్రతీ ఒక్కరి సంక్షేమం కోసం ప్రభుత్వం అలోచించి అందుకు తగ్గట్టు గా సంక్షేమ పథకాలను అందిస్తుందన్నారు.స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి మాట్లాడుతూసర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ స్ఫూర్తి తో మనందరం ముందడుగు వేయాలన్నారు. బడుగు బలహీన వర్గాలకుచెందిన పాపన్న ను చరిత్ర కారులు చిన్న చూపు చూశారని,భూస్వాముల కు వ్యతిరేకం గా అయన చేసిన దండయాత్ర ల గురించి ఎవరు గొప్ప గా చెప్పలేదన్నారు. పాపన్న ఖిలా షాపూర్ లో జన్మించారని,పాపన్న కట్టిన కోట అక్కడ ఉన్నందున దానికి ఖిలా షాపూర్ అని పేరు వచ్చిందన్నారు. చిన్న తనంలో నే బానిస, బీద బతుకులు ఎన్ని రోజులు అని ప్రశ్నించి ఇంట్లో నుండి వెళ్ళిపోయి సైన్యాన్ని తయారు చేసిభూస్వాముల ఘడి ల మీద దండయాత్ర చేసిన చరిత్ర పాపన్నది అన్నారు .18 వ శతబ్దం మొదట్లో సర్వాయి పాపాన్న పెద్ద ఎత్తున్న ఉద్యమం చేసి దండయాత్ర చేసి మొదలువరంగల్ కోట, ఆ తరువాత భువనగిరి కోట ను ఆక్రమించుకున్నాడన్నారు. తన వెంట వచ్చే సైన్యం కోసం మన జిల్లా లోనే రెండు కోటలు కట్టించాడన్నారు. అవి ఒకటి ఖిలా షాపూర్, రెండవ ది తాటికొండ అని తెలిపారు .సర్దార్ సర్వాయి పాపన్న సామ్రాజ్యం ఖిలా షాపూర్ నుండి హుస్నాబాద్ వరకు విస్తరింప చేసి బడుగు బలహీన వర్గాలకు ధైర్యం ఇచ్చారాన్నారు . జనగాం జిల్లా పోరాటాల గడ్డ, ఇక్కడ కేంద్రం గా ఎన్నో ఉద్యమాలు జరిగాయన్నారు .ఈ మట్టి లోనే తిరుగుబాటు చేసే, ప్రశ్నించే తత్త్వం ఉందన్నారు. ఈ జిల్లా లో పుట్టడం మన అదృష్టమన్నారు . చాకలి ఐలమ్మ, దొడ్డి కొమురయ్య, సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ లాంటి పోరాట యోధులకి మనం వారసులమన్నారు .ఈ మండలానికి సంవత్సరానికి రెండు చొప్పున 6 కమ్యూనిటీ హాల్ లను మంజూరు చేస్తానన్నారు . గౌడ కులస్తులు ఎవరైనా చెట్టు మీద నుండి ప్రమాదవశాత్తు పడి చచ్చిపోతే నెల లోపు ఎక్స్ గ్రేషియా వచ్చేలా చేయాలని మంత్రి పొన్నం ప్రభాకర్ ని కోరుతున్నానని తెలిపారు. కార్యక్రమంలో అధికారులు, నాయకులు పాల్గొన్నారు





## ట్రాఫిక్ పోలీస్ చేతుల్లో బాడీ వార్న్ కెమెరాలు



వరంగల్ క్రైమ్ సెప్టెంబర్ 29 సూర్య న్యూస్: వరంగల్ ట్రాఫిక్ విభాగం లోకి బాడీ వార్న్ కెమెరాలు వచ్చేసాయి ఇకపై మందుబాబులు తస్మాత్ జాగ్రత్తగా వుండాలని వరంగల్ ట్రాఫిక్ ఏసిపి సత్యనారయణ తెలియజేసారు. ట్రైసిటి పరిధిలో డ్రంక్ అండ్ డ్రై తనఖీతో పాటు శాంతి భద్రతల పర్యవేక్షణ విధులు నిర్వహించే సమయంలో ప్రజల నుండి ఎదుర య్యే సమస్యలను దాడులను నియంత్రించి పోలీస్ అధికారులు పారదర్శకంగా విధులు నిర్వహించేందుకు పోలీస్ శాఖ ప్రధాన కార్యాలయము నుండి మంజూరైన బాడీ వార్న్ కెమెరాలను వరంగల్ ట్రాఫిక్ ఏసిపి ట్రాఫిక్ అధికారులకు అందజేసారు. కమీషనరేట్ పరిధిలోని మూడు ట్రాఫిక్ పోలీస్ స్టేషన్లకు మూడు చోప్పున బాడీ వార్న్ కేమెరాలను అందజేయడం జరిగింది. ఇక పై నగరంలో ట్రాఫిక్ పోలీస్ అధికారులు బాడీ వార్న్ కెమెరాలను ధరించి తనీఖీలు చేపట్టడం జరుగుతుంది. తద్వారా తనిఖీల సమయంలో ఎవరైన వాహనదారుడు పోలీసులపై దాడులకు పాల్పడిన, దూషించి, మరేతర విధులను ఆటంకపరిచే విధంగా ప్రవర్తించిన పోలీస్ అధికారి ఒంటి వున్న కెమెరా సంఘటన స్థలంలో జరిగిన వాస్తవాలను చిత్రికరించడం జరుగుతుంది. అలాగే ట్రాఫిక్ అధికారులు తనీఖీల సమయంలో పారదర్శకంగా విధులు నిర్వహించేందుకు అనవుగా వుంటుందని ఏసిపి తెలియజేసారు.ఈ కార్యక్రమములో ట్రాఫిక్ ఇన్స్పెక్టర్లు రామకృష్ణ, షూకూర్, నాగబాబు తదితర సిబ్బంది పాల్గోన్నారు.

# గుండె పనితీరు పై అవగాహన కలిగి ఉండాలి

### వరంగల్ ఎంపి డాక్టర్ కడియం కావ్య

వరంగల్ ప్రతినిధి సెప్టెంబర్ 29 సూర్య : గుండె ఆరోగ్యం,పనితీరు పై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య అన్నారు.వరల్ హార్ట్ డే సందర్భంగా హన్మకొండ హంటర్ రోడ్డులోని మెడికవర్ హాస్పిటల్ లో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ఎంపీ డాక్టర్ కడియం కావ్య హాజరయ్యారు.మెడికవర్ హస్పటల్ వారు వరంగల్ కు మొదటిసారిగా అందుబాటు లోకి తీసుకువచ్చిన గుండెకు సంబందించిన అదునాతన ఇంట్రా విజువల్ ఆల్ట్రా సౌండ్ పరికరాన్ని ఎంపి కావ్య ప్రారంభించారు. అనంతరం ఎంపీ మాట్లాడుతూ మన జీవన శైలిలో వచ్చిన మార్పుల కారణంగా వయసుతో సంబంధం లేకుండా గుండె సంబంధిత వ్యాధుల బారిన పడుతున్నారని అన్నారు. ఒకప్పుడు 50 నుండి 60ఏళ్ళు పైబడిన వారిలోనే హార్ట్ ఎటాక్ లు వచ్చేవని కాని,ఇప్పుడు స్కూల్ విద్యార్థులలో కూడా హార్ట్ ఎటాక్ లు వస్తున్నాయని తెలిపారు. దీనికి కారణం మన ఆహారపు అలవాట్లు,శరీరక శ్రమ లేకపోవడం,మానసిక ఒత్తిడికి గురికావడం వంటివి ప్రధాన కారణాలని వివరించారు. ప్రతీ ఒక్కరూ గుండె ఆరోగ్యం పట్ల అప్రమత్తంగా ఉండలాని,నిర్లక్ష్యం చేయకుండా క్రమం తప్పకుండా పరీక్షలు చేయించుకోవాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో మెడికవర్ హాస్పిటల్ యాజమాన్యం, వైద్యులు తదితరులు పాల్గొన్నారు.






# పేద ప్రజలకు,సమ సమాజ స్థాపనకు ఎర్రజెండా ఎల్లప్పుడూ అండగా నిలుస్తుంది

### గుణిగంటి రాజన్న,సిపిఐ(ఎమ్) మహబూబాబాద్ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు



ఇనుగుర్తి, సెప్టెంబర్ 29, మేజర్ న్యూస్ (సూర్య):ఇనుగుర్తి మండల కేంద్రంలో సిపిఐ(ఎమ్) జాతీయ మహాసభలను ఇనుగుర్తి గ్రామ శాఖ అధ్యక్షులు గంజి సంజీవరెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈ మహాసభకు ముఖ్యఅతిథిగా హాజరైన సిపిఐ(ఎమ్) పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు గునిగంటి రాజన్న మాట్లాడుతూ సామాజిక,రాజకీయ,ఆర్థిక అసమానతలు లేని నూతన సమాజాన్ని ఏర్పాటు చేయడమే కమ్యూనిస్టులు లక్ష్యంగా పోరాడాలని సిపిఐ(ఎమ్) అన్నారు.దేశానికి స్వాతంత్ర్యం వచ్చింది మొదలుకొని నేటి వరకు దేశంలో,రాష్ట్రంలో ప్రభుత్వాలు ఎన్ని మారినా ప్రజల జీవన పరిస్థితుల్లో,స్థితిగతుల్లో ఎలాంటి మౌలిక మార్పులు జరగకపోవడం అత్యంత విచారకరమని అన్నారు. ఉద్యోగ,ఉపాధి అవకాశాలు కల్పించడంలో పాలక ప్రభుత్వాలు అత్యంత ఘోరంగా విఫలమయ్యారని అన్నారు.దీంతో నిరుద్యోగం పెరిగి అసమానతలు పెరిగిపోతున్నాయని అన్నారు.ప్రధానంగా పోడు భూములకు హక్కుపత్రాలు ఇచ్చి నిరుపేద గిరిజన కుటుంబాలను తక్షణమే ఆదుకోవాలని అన్నారు.రైతాంగం పండించిన పంటలకు గిట్టుబాటు ధర కల్పించాలి,భూమిని లేని పేదలందరికీ రెండు ఎకరాల భూమి ఇవ్వాలన్నారు.కార్మిక వర్గం ఐక్యతతో భవిష్యత్తు పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు.ఇనుగుర్తి మండల కేంద్రంగా ఏర్పడి రెండు సంవత్సరాలు కావస్తున్న ఇనుగుర్తి మండల కేంద్రంలో తహసిల్దార్ ఆఫీస్ తప్ప,మిగతా ప్రభుత్వ కార్యాలయాలు లేక ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారని ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం స్పందించి మిగతా ప్రభుత్వ కార్యాలయాలను ఏర్పాటు చేయాలని అన్నారు.ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే అమలు చేయాలని అన్నారు.అనంతరం ఇనుగుర్తి శాఖ నూతన కమిటీని ఎన్నుకోవడమైనది,శాఖ కార్యదర్శిగా ఆవుల వెంకన్న, సహాయ కార్యదర్శిగా గంజి సంజీవరెడ్డిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ఈ కార్యక్రమంలో సిపిఐ(ఎమ్) పార్టీ మండల కార్యదర్శి మోడెం వెంకటేశ్వర్లు,సిపిఐ(ఎమ్) పార్టీ జిల్లా నాయకులు మార్తినేని పాపారావు, రైతు సంఘం జిల్లా నాయకులు బొబ్బాల యాకూబ్ రెడ్డి,సిపిఐ(ఎమ్) పార్టీ మండల కార్యదర్శి,నెల్లికుదురు మండలం సిపిఐ(ఎమ్) పార్టీ మండల కార్యదర్శి తిలక్ గౌడ్ మండల కమిటీ సభ్యులు చాగంటి కిషన్,కవటి నరసయ్య,అల్పుగొండ సావిత్ర,సిఐటియు మండల కార్యదర్శి జల్లే జయరాజు,మరియు శాఖ సభ్యులు ఆవుల ఉప్పలయ్య మల్లెపాక యాకయ్య మరియు ఇతర రంగాల కార్మికులు పాల్గొన్నారు.

# ఘనంగా గ్రామ దేవత ఉత్సవాలు

### అమ్మవారికి శాంతి పూజలు

### ప్రతి ఒక్కరూ సంస్కృతి సాంప్రదాయాలను గౌరవించాలి ఏటూరు నాగారం ఎస్ఐ ఎస్కే తాజుద్దీన్

ఏటూరు నాగారం సెప్టెంబర్ 29 మేజర్ న్యూస్ సూర్య :మండల కేంద్రంలోని రామాలయంలో వీధిలో గ్రామ దేవత ముత్యాలమ్మ ఉత్సవాలను ఆదివారం గ్రామ ప్రజలు ఘనంగా జరుపుకున్నారు.గ్రామ దేవత ఉత్సవ కార్యక్రమాలకు స్థానిక ఎస్సై ఎస్కే తాజుద్దీన్ హాజరై అమ్మవారికి పాలాభిషేకం. నేయాభిషేకం. దీపారాధన శాంతి పూజా కార్యక్రమాలలో పాల్గొని అమ్మవారికి చీర జాకెట్ మంగళసూత్రాలను అందించి ప్రత్యేక పూజలు నిర్వహించారు.ప్రతి ఒక్కరూ సంస్క ృతి సాంప్రదాయాలను గౌరవించాలని అమ్మవార్ల ఆశీస్సులు గ్రామంలో ప్రజలందరికీ ఉండాలని అన్నారు.కుల మతాలకు అతీతంగా అందరూ కలిసి మెలిసి ఒకే కుటుంబంల ఐక్యతగా ఉండాలన్నారు. గ్రామంలో నెలకొన్న సమస్యలను గ్రామస్తులను అడిగి తెలుసుకున్నారు. ఏమైనా సమస్యలు ఉన్నట్లయితే తన దృష్టికి తీసుకురావాలని తెలిపారు. ముత్యాలమ్మ గుడి నిర్మాణానికి సహాయ సహకారాలు అందించి గుడికి రేకులు కలర్స్ విరాళంగా అందించిన ఎస్సై గారికి గ్రామస్తులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేసి అభినందించారు. ఈ



కార్యక్రమంలో గ్రామస్తులు గ్రామ పెద్దలు కే రతన్ కుమార్ కొండాయి రమేష్, దుర్గం శ్రావణ్, భోగం నాగేష్, దుర్గం దుర్గారావు ,చిన్న భోగు కన్నేశ్వరరావు, సునర్ కానీ శ్రీను, కొండ గొర్ల దుర్గయ్య,జాడి పిచ్చి. దుర్గం రాజేశ్వరి, దుర్గం దేవి, కొండాయి పార్వతి తదితరులు పాల్గొన్నారు.



# జిల్లాస్థాయి యువజనోత్సవాలలో కస్తూర్బా విద్యార్థుల ప్రతిభ

### అభినందించిన కస్తూర్బా స్పెషల్ ఆఫీసర్ మెట్టుపల్లి జ్యోతి

చెన్నారావుపేట సెప్టెంబర్ 29 (సూర్య మేజర్ న్యూస్): వరంగల్ పోతన విజ్ఞాన పీఠం ఆడిటోరియంలో శనివారం జిల్లా యువజన క్రీడల శాఖ ఆధ్వర్యంలో జిల్లా స్థాయి యువజన ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా చెన్నారావుపేట మండల కేంద్రంలోని కస్తూర్బా పాఠశాలలో పదవ తరగతి చదువుతున్న పావని అనే విద్యార్థిని ఆర్ట్ అండ్ క్రాఫ్ట్ విభాగంలో ప్రథమ బహుమతి సాధించి రాష్ట్ర స్థాయికి ఎంపిక కావడం జరిగింది. నవ్య సోలో ఫోక్ డాన్స్ లో తృతీయ బహుమతి సాధించడం జరిగింది. అనూష సోలో సింగింగ్ లో తృతీయ బహుమతి సాధించడం జరిగింది. ఫోక్ గ్రూప్ డాన్స్ లో సనుజ, ప్రశాంతి, వర్షిక, రేష్మిత, వైష్ణవి, స్వాతి, కీర్తన, పూజిత, సంధ్య, మహేశ్వరిలు తృతీయ బహుమతి సాధించడం జరిగింది. ఈ సందర్భంగా అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులను, గైడ్ టీచర్స్ జె. పల్లవి, డి. రజితలను పాఠశాల స్పెషల్ ఆఫీసర్ మెట్టుపల్లి జ్యోతి, ఉపాధ్యాయ బృందం అభినందించారు.



# రాష్ట్ర స్థాయి జానపద నృత్య పోటీలకు వావిలాల హై స్కూల్ విద్యార్థులు ఎంపిక



పాలకుర్తి సెప్టెంబర్29 మేజర్ న్యూస్: జిల్లా కేంద్రంలోని ఏకశిలా బిఈడి కళాశాలలో విద్యాశాఖ ఎస్సీఈఆర్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన జిల్లా స్థాయి జానపద నిత్య పోటీలలో మండలానికి చెందిన జడ్పిహెచ్ఎస్ వావిలాల విద్యార్థినిలు ప్రథమ స్థానం సాధించి వచ్చే నెలలో రాష్ట్రస్థాయిలో హైదరాబాదులో జరగబోయే పోటీల లో పాల్గొననున్నారని ప్రధానోపాధ్యాయులు పోతుగంటి నర్సయ్య తెలిపారు .డీఈవో కే రాము ముఖ్యఅతిథిగా మాట్లాడుతూ జానపదమంటే గ్రామీణ ప్రాంతాల ప్రజలకు సంబంధించిన సంస్క ృతి సంప్రదాయాల కలయికను ప్రతిబింబిస్తాయని తెలిపారు. విద్యార్థులకు విభిన్న సంస్క ృతుల పట్ల అవగాహన కూడా ఏర్పడుతుందన్నారు. అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్పర్సన్ కొనుకటి రాణి మరియు సభ్యులు మహాత్మా హెల్పింగ్ హాండ్స్ వ్యవస్థాపకులు గంటా రవీందర్, విద్యార్థులను ఈ కాంపిటీషన్ కి తయారుచేసిన బి కవిత మరియు ఉపాధ్యాయులను అభినందించారు.

# 67వ సాధారణ మహాజన సభ

## జిల్లాలోనే మొదటి స్థానం ఖానాపురం

## ప్రాథమిక వ్యవసాయ సహకారం సంఘం

## ఒడిసిఎంఎస్ చైర్మన్ -జి.రామస్వామి నాయక్



ఖానాపూరం సెప్టెంబర్ 29,సూర్య మేజర్ న్యూస్: ఖానాపూరం మండల కేంద్రంలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం కార్యాలయావరణంలో 67 వ సాధారణ సర్వసభ్య సమావేశం గూగులోతు రామస్వామి నాయక్ అధ్యక్షతన సభా సమావేశం నిర్వహించడం జరిగింది. గుగులోత్ రామస్వామి నాయక్ మాట్లాడుతూ ఖానాపురం సహకార సంఘం అభివృద్ధి చేస్తామని రైతులకు ఎరువుల అమ్మకంలోగాని కొనుగోలు కేంద్రంలోని జిల్లాలోని మొదటి స్థానంగా నిలిచిందని తెలిపారు. ఈనాటి సమావేశానికి ముఖ్యఅతిథిగా శాఖమూరి హరిబాబు ఏఎంసి వైస్ చైర్మన్ హాజరై సభను ఉద్దేశించి రైతులకు ఎరువుల వరి ధాన్యం కొనుగోలు కొరకు అనునిత్యం సహాయ సహకార అందిస్తామని సంఘ అభివృద్ధికి స్థానిక ఎమ్మెల్యే దొంతి మాధవ రెడ్డి సహకారంతో బుధరావుపేటలో షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణానికి కృషి చేస్తామని తెలిపారు. అలాగే గోదాం దగ్గరికి వెళ్ళడానికి వాహనాలకు ఇంబ్బందిగా ఉంది దానికి సి సి రోడ్డు మంజూరు చేపిస్తాం అన్నారు. రైతులకు ప్రభుత్వం ఎప్పుడు అండగా ఉంటుంది అన్నారు. చైర్మన్ వారి పాలకవర్గం అందరూ కలిసి మాజీ ఎంపిటిసి లకు మాజీ సర్పంచులకు మెమోంటోతో చాలువతో సత్కరించడం జరిగింది.ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ దేవినేని వేణు కృష్ణ,ఆంజనేయులు సీఈఓ డైరెక్టర్ సునీత సాంబయ్య, రాజు, కుమారస్వామి,అచ్యుతం రవీందర్ రావు, మాజీ ఎంపిటిసిలు మాజీ సర్పంచులు, సంఘ సభ్యులు రైతులు సొసైటీ కార్యాలయ సింబ్బంది రాజు, వినయ్, తదితరులు పాల్గొన్నారు.





## సమాచార హక్కు రక్షణ చట్టం


## జిల్లా యూత్ కన్వీనర్ గా కళ్లెపు ప్రణీత్



చెన్నారావుపేట సెప్టెంబర్ 29 (సూర్య మేజర్ న్యూస్): మండలం లోని కోనాపురం గ్రామానికి చెందిన న్యాయ విద్యను అభ్యసిస్తున్న కళ్లెపు ప్రణీత్ ను సమాచార హక్కు రక్షణ చట్టం-2005 వరంగల్ జిల్లా యూత్ కన్వీనర్ గా నియమిస్తున్నట్లు రాష్ట్ర నియామక ఇంచార్జి చందమల్ల సుధాకర్ ఆదివారం తెలిపారు.ఈ సందర్భంగా ప్రణీత్ మాట్లాడుతూ తన పై నమ్మకంతో ఈ బాధ్యతను అప్పగించినందున తాను ప్రజలకు ప్రభుత్వానికి మధ్య వారధిగా ఉంటూ, సంక్షేమ పథకాలు పేద ప్రజలకు అందే విధంగా ప్రయత్నం చేస్తూ, ప్రజలకు చట్టాలపై అవగాహన కల్పిస్తూ బాధ్యతాయుతంగా ఉంటానన్నారు.సంఘ అభివృద్ధికి తోడ్పడుతానని జిల్లా యూత్ కన్వీనర్ గా బాధ్యతలు అప్పగించిన సమాచార హక్కు రక్షణ చట్టం-2005 రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ గర్జె శ్యాంప్రసాద్ రావు, రాష్ట్ర ఉపాధ్యక్షులు చిలువేరు కరుణాకర్, ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షులు చెట్టబోయిన విద్యాసాగర్ లకి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి వరంగల్ జిల్లా జనరల్ సెక్రెటరీ అమీర్ ఖాన్, జనగామ జిల్లా అధ్యక్షులు లకుపతి, మహబూబాబాద్ జిల్లా సభ్యులు రమేష్, కిషన్, జిల్లా కార్యవర్గ సభ్యులు మహమ్మద్ యాకూబ్, రాజ్ కుమార్, చెన్నారావుపేట మండల సభ్యులు కళ్లెపు గణేష్ తదితరులు పాల్గొన్నారు.

## మాజి ఎమ్మెల్యే సోదరుడి దశదిన కర్మలో

## పాల్గొన్న అరూరి, నాగుర్ల



వరంగల్ ప్రతినిధి సెప్టెంబర్ 29 సూర్య: వరంగల్ తూర్పు మాజి ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ సోదరుడు రవికుమార్ ఇటివల ఆనారోగ్యం తో మరణించగా అదివారం నాడు ఆకుతోట కన్వెన్షన్ నందు దశదిన కర్మ ను నిర్వహించారు.ఈ కార్యక్రమానికి వర్ధన్నపేట మాజి ఎమ్మెల్యే, బిజెపి రాష్ట్ర నాయకులు అరూరి రమేష్, రైతు రుణ విమోచన కమిషన్ చైర్మన్ నాగుర్ల వెంకటేశ్వర్లు హజరై రవికుమార్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.వారి కుటుంబ సభ్యులను,మాజి ఎమ్మెల్యే నరేందర్ ను పరామర్శించారు.ఈ కార్యక్రమంలో వీరి వెంట పులి రాజు, సూరజ్ గౌడ్,నాయకులు తదితరులు ఉన్నారు.

## డప్పు కళాకారులను అభినందించిన

## మహబూబాబాద్ ఎమ్మెల్యే మురళి నాయక్



చెన్నారావుపేట సెప్టెంబర్ 29 (సూర్య మేజర్ న్యూస్): చెన్నారావుపేట డప్పు కళాకారులను మహబూబాబాద్ ఎమ్మెల్యే మురళి నాయక్ అభినందించారు. మహబూబాబాద్ జిల్లాలోని గోరు గుట్ట తండాలో ఓ వ్యక్తి మృతి చెందాడు. అతని అంత్యక్రియలకు డప్పు కొట్టడానికి చెన్నారావుపేట డప్పు కళాకారుల బృందం వెళ్ళింది. డప్పు కళాకారులు చేసిన విన్యాసాలను చూసి ఎమ్మెల్యే మురళి నాయక్ సంతోషం వ్యక్తం చేస్తూ అభినందించారు. ఈ కార్యక్రమంలో డప్పు కళాకారులు మేకల రాజు, హరీష్, రాజు, శ్రీధర్, కుమార్, మహేందర్, కృష్ణ, మేకల దయాకర్, కోడిపుంజుల ఐలయ్య, రాకేష్, గణేష్, కవి, గాయకుడు బరిగల రవీందర్, తదితరులు ఉన్నారు.

## ఒక్క క్లిక్ తో ఖాత మొత్తం కాలి చేశారు

### ఎకౌంటు నుండి 2 లక్షలు మాయం

### కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్న పోలీసులు

### సైబర్ మోసాల పట్ల అప్రమత్తంగా ఉండాలి

### చిట్యాల సిఐ డి మల్లేష్



గణపురం సెప్టెంబర్ 29 మేజర్ న్యూస్ సూర్య: ఒక్క క్లిక్ తో సైబర్ నేరగాళ్లు యూనియన్ బ్యాంక్ పేరు తో ఉన్న గ్రూపులో ఉన్న లింకు ద్వారా సుమారు రెండు లక్షలు కాజేశారు. గణపురం మండలం ధర్మ రావు పేట గ్రామానికి చెందిన ఆకుల కృష్ణ స్వామికి చెందిన ఖాతాలో సుమారు రెండు లక్షల పైగా ఉండడంతో లింక్ పై ఒక క్లిక్ చేసిన వెంటనే 20 వేలచొప్పున ఎకౌంటు నుండి డ్రా అయ్యాయి. స్నేహితుల సహాయంతో వెంటనే సైబర్ క్రైమ్ టోల్ ఫ్రీ నెంబర్ కు ఫోన్ చేయడంతో పోలీసులు స్పందించారు. ఎకౌంటు బ్లాక్ చేసినప్పటికీ కృష్ణ స్వామి ఎకౌంట్లో మాత్రం కేవలం రూ. 400 మాత్రమే చూపిస్తున్నాయి. కృష్ణస్వామి మొబైల్ హ్యాక్ ఆయిన వెంటనే గణపురం పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేయడంతో పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. అతని అకౌంట్లో ఉన్న మొత్తం 2 లక్షలకు పైగా డబ్బులు సైబర్ నేరగాళ్లు కాజేసినట్లు పోలీసులు గుర్తించారు.

**సైబర్ నేరగాళ్ల పట్ల జాగ్రత్తగా ఉండాలి**

సైబర్ నేరగాళ్ల పట్ల జాగ్రత్తగా ఉండాలని చిట్యాల సిఐ డి మల్లేష్ అన్నారు. సైబర్ నేరగాళ్ల బారిన పడి ధర్మారావుపేట గ్రామానికి చెందిన ఆకుల కృష్ణస్వామి ఎకౌంటు ఉండి డబ్బులు పోయిన మాట వాస్తవమేనని అతని వద్ద వెంటనే ఫిర్యాదు తీసుకొని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామన్నారు. సోషల్ మీడియాలో వచ్చే లింకులను అనవసరంగా క్లిక్ చేయొద్దని సిఐ సూచించారు. సైబర్ మోసగాళ్ల పట్ల ప్రతి ఒక్కరూ జాగ్రత్తగా ఉండాలని సిఐ సూచించారు.

## అక్రమ కేసులు తో బిసి ఉద్యమాన్ని ఆపలేరు

### తీన్మార్ మల్లన్న టీం జనగామ

### జిల్లా కన్వీనర్ కాసోజు బ్రహ్మ చారి



పాలకుర్తి సెప్టెంబర్ 29 మేజర్ న్యూస్: ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న తెలంగాణ రాష్ట్రం లోబిసి ప్రజలకు జరుగుతున్న అన్యాయాన్ని నిత్యం క్యూ న్యూస్ వేదికగా ప్రజలను చైతన్య పరుస్తున్న తీన్మార్ మల్లన్న పై రెడ్డి జాగృతి సంఘం వారు పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేయడం విడ్డూరంగా ఉందని తీన్మార్ మల్లన్న టీం జనగామ జిల్లా కో కన్వీనర్ కాసోజు బ్రహ్మచారి అన్నారు. ఈ సందర్భంగా బ్రహ్మచారి మాట్లాడుతూ తీన్మార్ మల్లన్న ప్రజల గొంతుక బీసీలు అన్ని రంగాలలో వెనుకబాటుకు గురవుతున్నారు అని అభివృద్ధికి ఆమడ దూరంలో అగ్రకులాలను నెట్టి వేయబడుతున్నాయని, విద్య వైద్యం, రాజకీయ సామాజిక న్యాయ అన్ని రంగాలలో బీసీలకు అన్యాయం, జరుగుతుంటే బీసీ సమాజాన్ని మేల్కొలిపే ప్రయత్నాలు చేస్తుంటే అది చూసి ఓర్వలేక బీసీ ఉద్యమాన్ని ఎలాగైనా నిరుర్చాలని, కుట్ర పన్ని రెడ్డి జాగృతి సంఘం కి సంబంధించిన వ్యక్తులు ఘట్కేసర్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయడం సిగ్గుచేటు అని అన్నారు.తీన్మార్ మల్లన్న పై అనేక రకాలుగా బెదిరింపులు దాడులు అక్రమ కేసులు , జైల్లో నిర్బంధించినప్పుడే ఎవరికీ భయపడలేదు తలవంచలేదు, మీరు ఇప్పుడు తీన్మార్ మల్లన్న పై పెట్టిన కేసులు కొత్త ఏమి కాదు, బిసి, ఎస్సీ, ఎస్టి సమాజం చైతన్యానికి పత్రిక,ఆయిన తీన్మార్ మల్లన్న పైన అనవసర రాద్ధాంతాలు చేస్తే మా టీం ఊరుకునే ప్రసక్తే లేదని హెచ్చరించారు.